# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 2, మార్చి 2023 | 16 పేజీలు


## కొండగట్టు దొంగల అరెస్టు




వివరాలు మెయిన్‌లో..

బిజెపి గూటికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

## భోగ శ్రావణి

ఢిల్లీలో కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్న శ్రావణి



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వేధింపులు భరించలేక తాను జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన డా.భోగ శ్రావణి అనంతరం టిఆర్ఎస్ సభ్యత్వానికి, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేశారు. బిఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేసిన అనంతరం నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్, హుజురాబాద్ ఎమ్మెల్యే, బిజెపి నేత ఈటల రాజేందర్‌లు భోగ శ్రావణి ఇంటికి వచ్చి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు భోగ శ్రావణిప్రవీణ్ బుధవారం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రి భూపేంధర్ యాదవ్ సమక్షంలో బిజెపిలో చేరి పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు.

2 లో..



## విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు..

# చర్యలు



**మెడికల్ కళాశాలల్లో కౌన్సిలింగ్ కేంద్రాలు**

**ఆదేశాలు జారీ చేసిన వైద్య ఆరోగ్యశాఖ**

**యోగా తప్పనిసరి అంటున్న కేంద్ర ప్రభుత్వం**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త**

తల్లిదండ్రులు తమ పిల్లలపై కొండంత ఆశలు పెట్టుకోవడం సహజం. నవ మాసాలు మోసి జన్మనిచ్చి నిరంతరం శ్రమించి జీవితంలో ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొని తల్లి దండ్రులు పిల్లలను చదివిస్తారు. తమ పిల్లలు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించాలని, సమాజంలో మంచి స్థాయిలో పిల్లలు ఉండాలని కోరుకుంటారు. ఈ క్రమంలోనే పిల్లలు అడిగిందే తడవుగా కావాల్సి నవన్నీ సమకూర్చుతూ పిల్లలు ఎక్కడా ఇబ్బందులు పడవద్దని తల్లిదండ్రులు భావిస్తారు. గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు. ఈ నేపథ్యంలో అనుకోని సంఘటనలకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతం. ఆవేశం కట్టలు తెంచుకుంటుంది. కడుపుకోత, కన్నీరు దు:ఖాన్ని మిగిలిస్తుంది. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో..

2 లో..

బిల్లులు రావడంలేదని సర్పంచ్

## ఆత్మహత్యాయత్నం



2వ పేజీలో...

**సుల్తానాబాద్, ప్రభాతవార్త :** చేసిన పనులకు బిల్లులు రావడంలేదని సర్పంచ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి తెలితే పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని రేగడిమద్దికుంట గ్రామసర్పంచ్ రవీందర్‌రెడ్డి గ్రామంలో చేసినపనులకు బిల్లులు రావడంలేదని మనస్థాపంతో ఆవేదనచెంది స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తనవెంట తెచ్చుకున్న పుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు.

## ఉద్యమాల గడ్డ కరీంనగర్ జిల్లా



2వ పేజీలో...

**హుజూరాబాద్, ప్రభాతవార్త :** కరీంనగర్ గడ్డకు ఓ ప్రత్యేకత ఉందని, తెలంగాణ సమాజానికి ఏం అవసరముందో తెలుసుకొని కోట్లాడే గడ్డ కరీంనగర్ గడ్డ అని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. హత్ సే హత్ జోడో యాత్ర బుధవారం సాయంత్రం హుజూరాబాద్‌కు చేరుకుంది.

తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ

హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలి

బిజెపి ప్రభుత్వం తెలంగాణకు చేసిందేమి లేదు

ఇసుక దోపిడిలో ఈటలకు వాటా ఉందా..?

టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

# ఉద్యమాల గడ్డ కరీంనగర్ జిల్లా

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ... నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అకాంక్షను గుర్తించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీదని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జెఏసి పెడితే జెండాలు కట్టినం, దొర వస్తే దండాలు పెట్టినం, రాష్ట్ర ఆవతరణ ఆలస్యమైతే ప్రాణాలు ఇచ్చి తెలంగాణను సాధించుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేండ్లు గడిచినప్పటికి కెసిఆర్ హామీలు నేటికి నెరవేరలేదన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బయ్యారంలో ఉక్కు కార్మాగారం నిర్మించాలని, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ పెట్టాలని, గిరిజన యూనివర్సిటి పెట్టాలని, ఐఐటి పెట్టాలని, నాలుగు వేల మెగా వాట్లతో ఎన్టీపిసి అధ్వర్యంలో పెట్టాలని, ఐటిఐఆర్ కారిడార్ ఇవ్వాలని, సాగునీటి ప్రాజెక్టులను జాతీయ హోదా కల్పించాలని, ఎయిమ్స్ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని చట్టబద్ధత చేసి పార్లమెంట్‌లో బిల్లు పెట్టామని తెలిపారు. బిజెపి నాయకులు ఎవరు తెలంగాణ కోసం ఉద్యమించలేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుష్మాస్వరాజ్‌ను ఒప్పించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన యాత్ర ఫలితంగానే బిజెపి నాయకులు ఢిల్లీ నాయకులు పిలిపించారని ఆయన తెలిపారు. స్వీస్ బ్యాంక్‌లో వేల కోట్ల నల్లధనం ఉందని, బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ నల్లధనాన్ని వెలికితీసి ప్రతి పేద వాడి ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పి తొమ్మిదేండ్లు గడిచిన 15 పైసలు కూడా వేయ్యలేదని అన్నారు. ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని మోడి చెప్పారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 70 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. తెలంగాణకు 70 లక్షల ఉద్యోగాలు ఇచ్చి ఉంటే తెలంగాణలో ఓ నిరుద్యోగ ఆత్మహత్యకు పాల్పడే వాడు కాదని అన్నారు. ఉద్యోగాల కోసం 21 కోట్ల దరఖాస్తులు వస్తే ఏడు లక్షల ఒక వెయ్యి ఆరవై నాలుగు ఉద్యోగాలు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోడి చెప్పడం సిగ్గుచేటని అన్నారు. పెట్రోల్, డిజిల్, గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం తప్పా బిజెపి ప్రభుత్వం చేసిందేమి లేదని అన్నారు. గత ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత కెసిఆర్ అవినీతిపై పోరాడుతామని చెప్పిన



ఈటల రాజేందర్ గెలిచి సంవత్సరం గడిచినప్పటికి ఎందుకు పోరాటం చేయ్యడం లేదో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కోసం చేసేందేమి లేదని అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఇసుక దోపిడి జరుగుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇసుక దోపిడిలో ఈటల రాజేందర్‌కు వాటా ఉందా అని ప్రశ్నించారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, ఆ రెండు పార్టీలు కలిసి ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని దోచుకుంటున్నాయన్నారు. కెసిఆర్ అవినీతి పాలన, ఆరాచకాలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట్లాడినప్పుడు బండి సంజయ్ ఎక్కడున్నాడని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని బిఆర్ఎస్ నాయకులు గొప్పలు చెపుతున్నారని, వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తే వచ్చే ఓట్లు అడగమని బిఆర్ఎస్ నాయకులకు ఆయన సవాల్ విసిరారు. తెలంగాణలో సబ్బండ వర్గాలు బాగుపడాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని అన్నారు. ఇప్పటి వరకు హుజూరాబాద్‌లో బిఆర్ఎస్, బిజెపికి అవకాశం ఇచ్చారని ఒక్కసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చి బల్మూరి వెంకట్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు, హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్, ములుగు ఎమ్మెల్యే సీతక్క, మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# క్వారీల పేరుతో ఇసుక దోపిడికి పాల్పడుతున్న కేసీఆర్ కుటుంబం

**- ఇదే తంతు కొనసాగితే ఈ ప్రాంతం ఎడారిగా మారుతుంది**

**- ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ - టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఇసుక క్వారీల పేరుతో కేసీఆర్ కుటుంబం ఇసుకను దోపిడి చేస్తుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. హాథ్ సే హాత్ భారత్ జోడో యాత్రలో భాగంగా బుధవారం జమ్మికుంట మండలంలోని తనుగుల, శంఖునిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పరిమళ కాలనీలో అక్రమ ఇసుక క్వారీలను టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... ఇసుక క్వారీల పేరుతో సిఎం కేసీఆర్ కుటుంబం ఇసుక దోపిడికి పాల్పడుతున్నారని, ఒకే పర్మిషన్ మీద నాలుగు క్వారీలను నడిపిస్తూ ఇసుక తరలిస్తున్నారని మండిపడ్డారు. ఇసుక దోపిడిని ప్రజలకు చూపెట్టడానికి ఇక్కడకు వచ్చానని తెలిపారు. అక్రమ ఇసుక తరలించి కోట్లు కుడబెడుతున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జేసిబిలు వాడి అక్రమ ఇసుక తరలిస్తున్నారని పేర్కొన్నారు. అధికారులను అడుగుదామంటే ఒక్క అధికారి అందుబాటులో లేడన్నారు. ఇక్కడ మొత్తం ప్రైవేటు సామ్రాజ్యంగా మారి అక్రమ ఇసుక తరలిస్తున్నారని అక్రమ ఇసుకపై ఫిర్యాదులు చేసిన వారిని ఇబ్బందులకు గురి చేసి దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. మానేరు వాగులో ఈ రకంగా ఇసుక తీస్తే రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం ఎడారిగా మారే అవకాశం ఉందన్నారు. ఇసుక మాఫియాలో కేసీఆర్ కుటుంబం భాగస్వామ్యం ఉందన్నారు. ఇంత అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఈ మాఫియా కేసీఆర్ కుటుంబానికి చెందిన జోగినపల్లి సంతోష్ రావు, జోగినిపల్లి రవీందర్ రావు అక్రమంగా ఇసుక తరలిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఎంపి బండి సంజయ్ కుమార్ ఏం చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే, ఎంపిలు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇసుక దోపిడిని ప్రజలకు చూపించి కోర్టుకు వెళ్ళి అక్రమ క్వారీలను మూసేసి వరకు పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. అక్రమ గ్రానైట్, ఇసుక మైనింగ్ వ్యాపారం కేసీఆర్ కుటుంబానికి ఆదాయ వనరుగా మారిందన్నారు. ఇసుక



మాఫియా వల్లనే కాళేశ్వరం కొట్టుకుపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి పాదయాత్ర కొత్త కాదని, మా పాదయాత్ర వల్ల కేసీఆర్ కుర్చీ కదులుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పై టిఆర్ఎస్ పార్టీ దాడులు చేస్తుందని. దాడులు చేసి సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ దాడులకు భయపడదని, తప్పకుండా ప్రజా సమస్యలపై పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిలు పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ బల్మూరి వెంకట్, మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్, కాంగ్రెస్ నాయకులు వెంకన్న, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, ఇంగిలే రామారావు, మొలుగూరి సదయ్య, ఎండి సజ్జత్, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి గూటికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

# భోగ శ్రావణి

మొదటి పేజీ తరువాయి...

**బిజెపిలో సైనికురాలిగా పనిచేస్తా : శ్రావణి**



బిజెపిలో ఒక సైనికురాలిగా పనిచేస్తానని బిజెపిలో చేరిన అనంతరం భోగ శ్రావణి అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే అణచివేతకు గురై, కన్నీరు పెట్టుకొని తాను మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశానన్నారు. తాను కన్నీటితో రాజీనామా చేసినప్పటికీ బిఆర్ఎస్ పార్టీ నుండి తనకు ఎలాంటి ఓదార్పు లభించలేదని, అయితే ఒక ఆడబిడ్డగా తనను అక్కున చేర్చుకున్న బిజెపి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు భరోసా కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్, ఎంపి ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే ఈటల రాజేంధర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మోడీ నాయకత్వంలో భారతమాత సేవ చేసేందుకు ఒక సైనికురాలిగా పనిచేస్తానని తెలిపారు. జగిత్యాల జిల్లాలో బిజెపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ ఉపాధ్యాక్షురాలు, మాజీ మంత్రి డికె అరుణ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి, జగిత్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణరావు, జగిత్యాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రంగు గోపాల్ తదితరులు ఉన్నారు.

## బిల్లులు రావడంలేదని సర్పంచ్

# ఆత్మహత్యాయత్నం

మొదటి పేజీ తరువాయి...

వెంటనే గమనించిన కార్యాలయ సిబ్బంది స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అప్పులు తీసుకొచ్చి పనులుచేస్తే వడ్డీలు కట్టలేక ఇటు బిల్లులు రాకా ఆర్థికంగా నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, చేసేదేమి లేక ఆత్మహత్మాయత్నానికి పాల్పడ్డానని అన్నారు.

## వైఎస్ఆర్ విగ్రహం కూల్చినవారిపై చర్యలు తీసుకోవాలి

**పాలకుర్తి, మార్చి1 ప్రభాతవార్త :**

పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామంలో మాజీ సీఎం వైఎస్ఆర్ విగ్రహం కూల్చివేతదారులపై కఠినచర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి డిమాండ్ చేశారు. బుధవారం మండలకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో తీసుకవచ్చి దేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దిన మహానేత డా.వైఎస్ఆర్ అని అన్నారు. రాజశేఖర రెడ్డి విగ్రహం తొలగించిన దుండగులపై చట్టరిత్యా చర్య తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, నాయకులు ఆదినారాయన బైకాని ఐలేష్, లావుడ్య భాస్కర్, గాదెపాక భాస్కర్, గోనె మహేందర్ నారగానిఎల్లయ్య, బైరు భార్గవ్, బత్తిని అశోక్ పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

ఇంజనీరింగ్, డిగ్రీ, మెడికల్ కళాశాలల్లో జరుగుతున్న సంఘటనలు విద్యార్థుల ఆత్మహత్యల పరంపర తల్లిదండ్రులకు శోకాన్ని, కడుపుకోతను మిగులుస్తుంది. మెడికో విద్యార్ధిని ప్రీతి ఆత్మహత్య అనంతరం రాష్ట్రం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అంతే కాకుండా అక్కడక్కడా విద్యార్థులు చేసుకుంటున్న ఆత్మహత్యలకు అనేక కారణాలు లేకపోలేదు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు తల్లిదండ్రులతో పాటు మేధావులు సైతం అభిప్రాయపడుతున్నారు. స ంఘటనలు ఎందుకు జరుగుతున్నాయి. ముందుగా మూలాలను గుర్తించి అందుకు భాద్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి. పునరావృతం కాకుండా ఉండేందుకు కఠిన చట్టాలు, నిర్ణయాలు ఉండాలని, వాటిని సమర్ధవంతంగా అమలు పరచాలని అభిప్రాయపడుతున్నారు. విద్యాపరంగా కూడా ఒకవైపు ఇంజనీరింగ్, మరో వైపు మెడికల్ విద్యార్థుల్లో ఒత్తిడి పెరుగుతుంది. పలు చోట్ల వేధింపులు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ గుర్తించింది. అందుకే మరో అడుగు ముందుకేసి వైద్య ఆరోగ్యశాఖ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కళాశాలల్లో వెంటనే కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఒత్తిడి సమస్యతో భాదపడుతున్న విద్యార్థులను గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని, విద్యార్థుల నుండి ఫిర్యాధులు వచ్చిన వెంటనే పరిష్కారానికి చొరవ చూపాలని సదరు ఆదేశాల్లో పేర్కొంది. అంతే కాకుండా వచ్చిన ఫిర్యాధులను తమకు పంపాలని వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. సమస్యల పరిష్కారానికి ఏ చర్యలు తీసుకున్నారో తెలియజేయాలి. విద్యార్థుల జాబ్ చార్టు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పూర్తి స్థాయి సమాచారం పంపాలని వైద్య ఆరోగ్యశాఖ ఆదేశించింది. వేధింపులకు పాల్పడుతున్న సీనియర్ల వివరాలను కూడా సేకరించి తెలియజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముందు జాగ్రత్తగా 24 గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని సూచించింది. ఆపదలో ఉన్న వారు హెల్ప్‌లైన్ నెంబర్‌కు ఫోన్ చేయవచ్చు. మెడికల్ కళాశాలల్లో ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జాతీయ మెడికల్ కమీషన్(ఎన్ఎంసి) కూడా ఆత్మహత్యలను నివారించేందుకు అన్ని రకాల చర్యలను తీసుకు ంటుంది. ఇదిలా ఉండగా విద్యార్థులు ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు యోగా తప్పనిసరి అని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. విద్యార్థులు రోజూ యోగా చేస్తే ఒత్తిడి నుండి బయటపడవచ్చని కేంద్ర ప్రభుత్వం సదరు ఆదేశాల్లో పేర్కొంది. ఆత్మహత్యలకు పాల్పడుతున్న మెడికో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపధ్యంలో ఒత్తిడిని తట్టుకునేలా చర్యలు చేపడుతున్నారు. జాతీయ వైద్య కమీషన్ కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్న మెడికో విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తుంది. ప్రతికూల పరిస్థితులను తట్టుకునేలా విద్యార్థుల్లో నైతిక బలం, శక్తిని ఇచ్చేందుకు ప్రయత్నించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆత్మహత్యల నివారణకై ఉద్యమం జరగాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఆత మ్మహత్యల ఘటనలకు మూలాలను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు.

# ఇసుక క్వారీలను సందర్శించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి

### - పంట పొలాలు దెబ్బతింటున్నాయని మొరపెట్టుకున్న రైతు రాకేష్



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

హాత్ సే హాథ్ భారత్ జూడో యాత్రలో భాగంగా జమ్మికుంట మండలంలోని తనుగుల, శంభునిపల్లి గ్రామపంచాయతీ పరధిలోని పరిమళ కాలనీలో గల అక్రమ ఇసుక క్వారీలను బుధవారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సందర్శించారు. క్వారీ నిర్వహిస్తున్న పరిసర ప్రాంత రైతుల పంట పొలాలు దెబ్బ తింటున్నాయని తనుగుల గ్రామానికి చెందిన రైతు పైడిపల్లి రాకేష్ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎదుట మొర పెట్టుకున్నాడు. ఎవరికి చెప్పినా పట్టిచుకోవడం లేదని రేవంత్ రెడ్డి ఎదుట రైతులు వాపోయారు. ఇసుక లారీలు ఆపితే పోలీసులచే కేసులు పెట్టిస్తున్నారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వస్తున్నారని తెలిసి పనులు ఆపినట్లు గ్రామస్థులు తెలిపారు. మానేరు మొత్తం ఖాళీ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆందోళన చెందవద్దని రైతులకు రేవంత్ భరోసా కల్పించారు. ఆయన వెంట మాజీ ఎంపిలు పొన్నం ప్రభాకర్ గౌడ్, సిరిసిల్ల రాజయ్య, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్య నారాయణ, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఠాకూర్ మక్కా సింగ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు సాయిని రవి, ఇంగిలే రామారావు, పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, వెంకన్న, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, గూడెపు సారంగపాణి, మొలుగూరి సదయ్య, ఎండి. సజ్జత్, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ కార్పొరేషన్ కార్మిక విభాగం కో ఆర్డినేటర్‌గా ఎండి.ప్యారేమియా

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ రామగుండం కార్పొరేషన్ కార్మిక విభాగం కో ఆర్డినేటర్‌గా ఎండి.ప్యారేమియా నియమితులయ్యారు. ఈ మేరకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆయనకు నియామకపు ఉత్తర్వులు అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వివరించాలని, కార్పొరేషన్ పరిధిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, నాయకులు పర్లపల్లి రవి, బొడ్డు రవీందర్, నూతి తిరుపతి తదితరులున్నారు.

## మాదిగ అమరవీరులకు నివాళి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అమరులైన మాదిగ వీరులకు స్థానిక న్యూబస్టాండ్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ బలవంతుల సురేష్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగ సోదరులు అమరులు కావడం బాధకరమన్నారు. ప్రభుత్వాలు కళ్లు తెరిసి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కసవత్తుల లక్ష్మీరాజం, దెయ్యల హన్మంతు, బొడ్డు నరేష్, మాట్ల బుచ్చన్న, తెడ్డు రాజం, ప్రభాకర్, కిరణ్, విజయ్, విక్రమ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ ధరలకు నిరసనగా మహాధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.

పెంచిన వంట గ్యాస్ ధరలను నిరసిస్తూ, ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3న గోదావరిఖని ప్రధానచౌరస్తాలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ నాయకులు పిటి.స్వామి, తోడేటి శంకర్ గౌడ్, దీటి బాలరాజు, నారాయణ దాసు మారుతి, పర్లపల్లి రవి, బెంద్రం రాజిరెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాస్, చెప్యాల రామారావు, మేకల పోశం, మండల రమేష్ గౌడ్, అచ్చ వేణు, మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, చెలకలపల్లి శ్రీనివాస్, బొడ్డు రవీందర్, మేడి సదానందం, తిరుపతి నాయక్, ఇంజపురి నవీన్ తెలిపారు. బిజెపి ప్రభుత్వ పాలనలో సామాన్యులు బతికే పరిస్థితి లేదని, ప్రధాని మోడీ పేదలను కొట్టి పెద్దలకు పెడుతున్నారని ఆరోపించారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## ఘనంగా ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి జన్మదినం సందర్భంగా గోదావరిఖనిలో వేడుకలను, పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 30 యూనిట్ల రక్తం సేకరించి బ్లడ్ బ్యాంక్‌కు అందించారు. అదేవిధంగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ హిమబిందు చేతుల మీదుగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కీర్తి నాగార్జున, తిట్ల రమేష్, పరికిపండ్ల రాము, జాగిరి శ్రీకాంత్, రౌతు మహేష్, మిట్టపల్లి రాజేందర్, కన్నం తిరుపతి, కన్నం వెంకటేష్, పరికిపండ్ల సుమంత్, సిలివేరు గణేష్, బండి శ్రీను, మోహన్ రెడ్డి తదితరులున్నారు. అదేవిధంగా గాంధీనగర్‌లోని ఎండిహెచ్ డబ్ల్యూఎస్ బాలల సంరక్షణ కేంద్రంలో ఫౌండేషన్ సభ్యులు వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా పరికిపండ్ల రాము, కార్పొరేటర్ ఐత శివ కుమార్ హాజరై జన్మదిన కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, గుమ్ముల శ్రీధర్, ఆలయ ఫౌండేషన్ సభ్యులు కనకరాజు, నరేష్, వేణు, హరి, రామక్రిష్ణ, రమేష్, అప్సర్ పాషా, శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా పవిత్రోత్సవాలు ప్రారంభం

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగే పవిత్రోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ సాంప్రదాయ ప్రకారం గత ఏడాది కాలంగా ఆలయంలో లోపాలను ప్రాయశ్చిత్తం లోకకళ్యాణార్థం ప్రతి ఏటా పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ, ఈ నేపథ్యంలో బుధవారం శ్రీ స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయం నుండి యాగశాలకు తరలించి, పవిత్రలతో అర్చకుల ఆధ్వర్యంలో ఊరేగింపుతో యాగశాలకి ప్రవేశింపజేశారు. ఈసందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక అలంకరణ జరిపి, పుణ్యాహవాచనం, అంకురారోహణ, అఖండ దీపస్థాపన, మధ్యాహ్నం తిరుమంజనం, ఆరాధన, సాయంత్రం మంత్రపుష్పం, అగ్ని ప్రతిష్ట, హనుమాన్ చాలీసా, జలధి వాహనం, స్తపిత దేవతరాధన, తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో వెంకటేష్, ట్రస్ట్ చైర్మన్ మారుతి, ముత్యంపేట సర్పంచ్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కంటివెలుగుతో పేదల జీవితాల్లో వెలుగు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



కంటివెలుగుతో పేదల జీవితాల్లో వెలుగు నింపుతుందని కౌన్సిలర్ చింతల సునీతరాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియో గించుకోవాలని అన్నారు. పట్టణంలోని 8వ వార్డు మార్కండేయ కాలనీలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వార్డులోని అర్హులను గుర్తించి కంటి అద్దాలతో పాటు మందులు అవసరమైనవారికి ఆపరేషన్లు ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శ్రీజ, హెచ్ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, షహనాజ్, మానస, ఏఎన్ఎంలు సరస్వతి, శారద, కవిత, ఆర్పీలు రమ, వార్డు ఆఫీసర్ రమేష్, మరియు ఆశావర్కర్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా ఐఏఎస్ నరహరి జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



పద్మశాలి ముద్దుబిడ్డ పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్ వాసి, స్నేహశీలి, మృదుస్వభావి, కార్యదీక్ష పరులు ప్రజాసేవ పరమావధిగా భావించే జనహృదయ నేత ఆలయఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మధ్యప్రదేశ్ పరిపాలన మున్సిపల్ కమీషనర్ అండ్ సెక్రటరీలో విధులు నిర్వహిస్తున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పద్మశాలి యువజన సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుండి కష్టపడి చదువుకొని అంచెలంచెలుగా ఎదిగి ఐఏఎస్‌గా పదోన్నతి పొంది ఆలయఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతోమందికి కృత్రిమ అవయవాలు అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్న ఐఏఎస్ నరహరికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో ఇంకా అనేక ఉన్నతస్థాయిలో ఉండి నిరుపేదలకు సేవలు అందించాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకుడు బొద్దుల సాయినాథ్, దూడం లింగమూర్తి, ప్రవీణ్, రామ్మూర్తి, నాయకులు రామస్వామి, వెంకటరమణ, తిరుమల్‌దాస్ పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్‌లో సీటు సాధించిన కేరళ స్కూల్ విద్యార్థినీ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కేరళ హైస్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థినీ గిరి కన్యాకుమారీ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ -2023ఫలితాల్లో 48,859వ ర్యాంక్ రావడంతో సీట్ సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్స్ ఎంఏ. బారీ, సెలీనా బారీలు మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞానాభివృద్ధియే లక్ష్యంగా చేసుకొని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ, జీవిత గమ్యానికి మార్గం సుగమం చేసుకోవడం మా బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో చదివి తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కోరారు. అనంతరం విద్యార్థినీని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖనిలో నత్త కూడా సిగ్గుపడేలా డబుల్ బెడ్ రూంల నిర్మాణం

**- సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

గోదావరిఖనిలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పనులు నత్త కూడా సిగ్గు పడేలా నడుస్తు న్నాయని సిపిఐ నగర కార్యదర్శి కె.కనక రాజ్ విమర్శించారు. బుధవారం సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కనకరాజ్, గోషిక మోహన్, గౌతం గోవర్ధన్ డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కనకరాజ్ మాట్లాడుతూ 2016లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లు రాముగుండం కార్పొరేషన్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌లో 850 నిర్మిస్తున్నప్పటికీ దాదాడు ఏడు సంవత్సరాలు గడుస్తున్న ఆ



నిర్మాణ పనులు ఇంకా పూర్తి కాకుండా నత్త నడకన కొనసాగుతున్నాయని అన్నారు. గతంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు కోసం డ్రా తీసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వెళ్లి పరిశీలన జరిపాకే మంజూరు చేయా లని డిమాండ్ చేశారు. అదే విధంగా రామగుండం కార్పొరేషన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో మార్చి 9న రామగుండం కార్పొరేషన్ కార్యాల యాన్ని ముట్టడిస్తామని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నాయ కులు తాళ్లపల్లి మల్లయ్య, మాటేటి శంకర్, ఎర్రల రాజయ్య, మార్కపూరి సూర్య, శనిగరపు చంద్రశేఖర్, రేణికుంట్ల ప్రీతం, సిరిసిల్ల మల్లేష్, కలవల జగన్, ఆసాల నవీన్, అబ్దుల్ కరీం, సుధీర్ తదితరులున్నారు.

## ఎన్‌సిసి కంపెనీ కార్మికులకు అండగ ఉంటా

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

*మంథని - ప్రభాతవార్త*



మండలంలోని పాతరచ్చపల్లి గ్రామ శివారులోని ఎన్‌సిసి కంపెనీ కార్మికులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. బుధవారం ఎన్‌సిసి కార్మికులు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రచ్చపల్లి గ్రామ సర్పంచ్ కనవేన శ్రీనివాస్ ఆధ్వర ్యంలో జడ్పీచైర్మన్‌ను కలిసారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను జడ్పీ చైర్మన్ పుట్ట మధుకు వివరించారు. గత నాలుగు సంవత్సరాలుగా ఓసిపి 2 ఆఫ్ లోడింగ్ కంపెనీ ఎన్‌సిసిలో వొల్వొ డ్రైవర్స్ హెల్పర్స్‌గా పనిచేస్తున్న తమకు ప్రతి సంవత ్సరం వెయ్యి రూపాయలు జీతం పెంచాల్సి ఉన్న యాజమాన్యం పెంచటం లేదని వారు తెలిపారు. అదేవిధంగా టెండర్ పూర్తి అవటంతో ఎన్‌సిసి యాజమాన్యం తమతో వెట్టిచాకిరి చేయిస్తుందని మార్చినెలనుండి కేవలం ప్రభావిత గ్రామాల వారిని మాత్రమే ఉంచుకుని చుట్టుపక్కల గ్రామాలవారిని ఉద్యోగాల నుండి తొలగించారని వారు పేర్కొన్నారు. ఎన్‌సిసి కంపెనీలో పనిచేస్తున్న ప్రతి కార్మికునికి నెల వేతనం అదనంగా ఇవ్వాలని విటిసి మెడికల్ పేరిట ప్రతి ఒక్కరి దగ్గర ఎన్‌సిసి యాజమాన్యం రూ.2,500 కటి ్టంచుకుందని టెండర్ పూర్తి కావటంతో కంపెనీ వారు తిరిగి కార్మికులకు చెల్లించాలని వారు తెలిపారు.కార్మికుల సమస్యలను విన్న జడ్పీ చైర్మన్ వెంటనే స ్పందించి ఎన్‌సిసి యాజమాన్యం ప్రభాకర్‌తో మాటా ్లడి ఎన్‌సిసి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ కార్మికుల పట్ల తాను ఎల్లప్పుడు అండగా ఉంటి వారి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు.

## లొంకకేసారం సర్పంచ్‌ని పరామర్శించి ఎమ్మెల్యే దుద్దిళ్ల

*రామగిరి,మార్చి01,ప్రభాతవార్త*

మండలంలోని లొక్కకేసారం సర్పంచ్ ఎండీ మంజూరు సతీమణి



సలేహబేగం ఆదివారం గుండె పోటుతో మరణించింది తెలిసిన విషయమే. ఈక్రమంలో బుధ వారం సాయంత్రం లొక్కకే సారం సర్పంచ్ ఇంటికి వెళ్ళి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఎండీ మంజూరు వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఈసందర్బంగా సానూ భూతి వ్యక్తం చేశారు. ఆయన వేంట మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, తదితరులున్నారు.

## రాములోరిని దర్శించుకొన్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*



హుజురాబాద్ నియోజకవర్గంలో 'హాత్ సే హాత్ జోడో యాత్ర'లో భాగంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి బుధవారం ఉదయం అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు రెవంత్‌రెడ్డికి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీర్వచనం తీసుకొని పాదయాత్రకు బయలు దేరారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు బల్మూరి వెంకట్, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు కవ్వంపెల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కర్ర భగవాన్‌రెడ్డి, పత్తి కృష్ణారెడ్డి, గూడెపు సారంగపాణి, సాయిని రవి, వంగ రామకృష్ణ, ఇంగిలే రామారావు, ములుగూరి సదయ్య, కొల్లూరి కిరణ్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని రాయికల్ రోడ్ మాదాపూర్ కాలనీలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం స్థాపితదేవత పూజ, మూలమం త్ర హవనం, యంత్రస్థాపన, బలి హరణం, పూర్ణాహుతి, నేత్రోల్మీలనం, ప్రాణ ప్రతిష్ట, కలశ ఉద్వాసన, మహాదాశ్వీరచనం, ఈ వేడుకల్లో కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట ్ల విద్యాసాగర్‌రావు, సతీమణి సరోజనలు పూజలునిర్వహించుకోగా మున్సి పల్ చైర్మెన్ అన్నం లావణ్య, గౌడ సంఘ సభ్యులు, మహిళలు ఎమె ్మల్యే దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకల్లో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**- సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు గణేష్**

*మంథని - ప్రభాతవార్త*



అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్ డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు పిలుపు మేరకు అంగన్‌వాడీ ఉద్యోగులు మంథని తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తాహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్‌మాట్లాడుతూ 40 సంవత్సరాల నుండి అంగన్‌వాడీ ఉద్యోగులు చాలీచాలని జీతాలతో తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని వారికి పిఎఫ్, ఈఎఫ్ఐ సౌకర్యం కల్పించాలని ఆరోగ్య లక్ష్మి మెను ఛార్జీలను పెంచాలని గత 7 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న టిఏ డిఏలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు కనుకలక్ష్మి, జయప్రద, రాధాబాయి, రాజేశ్వరి, విజయలక్ష్మి, శారద, రజిత, సుగుణ, వనిత పాల్గొన్నారు.

## చింతకుంట పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేంది లేదు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పై స్థానిక టిఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు.బుధవారం రోజున ఎలిగేడులో విలేకరులతో మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గాన్ని స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి చేసిండని గొప్పలు చెప్పుకోవడం కాదు బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరావు పెద్దపల్లి ఎమ్మెల్యే అసమర్థత వలన మండలానికి రావలసిన జూనియర్ కళాశాల 50 పడకల ఆసుపత్రి పోలీస్ స్టేషన్ మహిళా సంఘాల భవన్ గురుకుల పాఠశాల వేరే జిల్లాలకు తరలిపోయిన ఎమ్మెల్యే పట్టించుకోలేదన్నారు. తమ తప్పుల్ని కప్పిపుచ్చుకోవడం కోసం మాజీ ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఇలాంటి ఉకదంపుడు ప్రెస్మీట్లకు భయపడేది లేదని హెచ్చరించారు. ఎలిగేడు మండల కేంద్రానికి మంజూరైన డబల్ రోడ్డు నిర్మాణానికి వాడే కంకర కాంగ్రెస్ నాయకులు భూమిలో పోసినందుకు ఆ కాంట్రాక్టర్‌ను ఎంపీపీ స్రవంతి ఇబ్బంది పెట్టింది. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తున్నారని బహిరంగ చర్చకు మేము సిద్ధం అన్నారు. ఈ సమావేశంలో సర్పంచులు కే.వెంకటేశ్వరరావు, సింగిరెడ్డి, ఎల్లవ్వ, రాజేశ్వర్‌రెడ్డి, ఎలిగేడు ఉపసర్పంచి కే.వెంకటేశ్వరరావు, నాయకులు నరహరి సుధాకర్‌రెడ్డి, దుగ్యాల సంతోష్‌రావు, ఏలేటి రాజేశ్వర్‌రెడ్డి, పెద్దపల్లి దేవరాజు, దుగ్యాల రామచంద్రరావు,అమ్ముల రమేష్, బసంపల్లి కొండయ్య, చిగుర్ల జగ్గయ్య, అమ్ముల శ్రీనివాస్,నరహరి మోహన్‌రెడ్డి, చింతిరెడ్డి, శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# పొలాసలో ఘనంగా సహస్ర దీపాలంకరణ

## లలితమాత భక్తి గీతాల పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆలయ ఫౌండర్ స్వరూప

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితమాత ఆలయంలో సహస్ర (వేయి) దీపాలంకరణ కార్యక్రమాన్ని మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.108 శ్రీ చక్ర సహిత లలితమాత ఆలయంలో ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని వివిధ రకాల పూలు,పండ్లతో అందంగా అలంకరణ చేసిన మహిళలు,భక్తులు పూజలు చేశారు.శ్రీ మణిద్వీప వర్ణన, లలితా సహస్ర నామ పారాయణం,సుహాసినిలు గావించారు. అనంతరం జైశెట్టి నీలిమశరత్ దంపతులు సమాకుర్చగా అమ్మవారి ముందు వేయి దీపాలంకరణ చేసి అన్నదానం నిర్వహించారు. జగిత్యాలకు చెందిన పూటూరి కళ్యాణి హరీష్ రచించిన లలితమాత అమ్మవారి భక్తిగీతాల పుస్తకాన్ని ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య,పాంపట్టి రవీంధర్ సులోచన,బుస గంగారాం దంపతుల చేతుల మీదుగా ఆవిష్కరణ చేసి కళ్యాణిని అభినందించారు. కార్యక్రమంలో సులోచన,పూటూరి కళ్యాణి, రజిత, ప్రసన్న, అర్చన, శైలజ, వనజ, మహేంధర్,తదితరులు పాల్గొన్నారు.



## గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల మందు పంపిణీ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా మెట్టుపల్లి మండలం చౌలమద్ది గ్రామంలో బుధవారం గొర్రెలు,మేకలకు ఉచిత నట్టల మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మండల పశు వైద్య అధికారిణి డా.కొమ్మెర మనీషాపటేల్ మాట్లాడుతూ నివారణ మందులను జీవాలకు తాగిపిస్తే కడుపులో ఉన్న అంతర పరన్న జీవులు నశించి జీవాల ఎదుగుదలకు తోడ్పడుతుందని కావున గ్రామంలోని గొర్రెల కాపరులు అందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి, పశు వైద్య సిబ్బంది మురళి, రవీంధర్, రమాదేవి, చిరంజన్, యాదవ సంఘం సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పరికిపండ్ల నరహరి ఐఏఎస్ జన్మదినం సందర్భంగా వికలాంగురాలికి వీల్ చైర్ అందుచేత

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన గోపగాని మధురామ్మ అనే నడవలేని స్థితిలో ఉన్న వృదురాలు వీల్ చైర్ కోసం ఆలయ ఫౌండేషన్ని సభ్యులు రౌతు, మహేష్ ,కీర్తి, నాగా ర్జునను సంప్రదించగా, ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపాల్,సెక్రెటరీ పరికిపండ్ల నరహరి ఐఎఎస్ జన్మదిన సందర్భంగా సుంకరి వంశీ సహకారంతో బుధవారం మధురామ్మ కి వీల్ చైర్ను అందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మిట్టపల్లి రాజేందర్,జాగిరీ శ్రీకాంత్,సిలివేరు గణేష్,చిలివేరు సంపత్ పాల్గొన్నారు.

## పోలీస్స్టేషన్ను ఆకస్మిక తనికి చేసిన సిపి

చొప్పదండి ప్రభాతవార్త:



కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బారాయుడు చొప్పదండి పోలీస్స్టేషన్ను బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనికి చేశారు. ఈ సందర్భంగా పోలీస్స్టేషన్లోని రిసిప్షన్ రిజిస్ట్రర్, జిడి పలు పిటిషన్లను తనికి చేశారు. పిటిషను జిడి ఎంట్రీ చేయాలని సూచించారు. పోలీస్స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారలకు రశీదు ఇచ్చి వారి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. అలాగే పోలీస్స్టేషన్లోని పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రీనరి మెయింటెన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఎసిపి కరుణాకర్, చొప్పదండి సిఐ గోపతి రవీందర్, ఎస్సై ఉపేంద్రచారి పాల్గొన్నారు.

## రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఎక్కడా...?

### ప్రజాగోస బిజెపి భరోసాలో మాజీ ఎమ్మెల్యే శోభక్క

బుగ్గారం,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో మంగళవారం రోజున నిర్వహించిన ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శోభక్క మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతలకు లక్ష రూపాయల రుణమాఫీ ఎందుకు చేయలేదని,దళితులకు మూడు ఎకరాల భూమి ఎక్కడ ఇచ్చారని,డబుల్ బెడ్రూం ఇండ్లు లేని నిరుపేదలకు ఎందుకు ఇవ్వడం లేదని, నీళ్లు, నిధులు నియామకాలు ఎక్కడ అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మాటలు తప్ప చేతల ప్రభుత్వం కాదని, ముఖ్యమంత్రి ఇంట్లో అందరికీ పదవులు ఉన్నాయని,తెలంగాణలోని యువతకు ఉద్యోగాలు లేక గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేడవేణి శ్రీధర్,స్వచ్ఛ భారత్ కేంద్ర కమిటీ ఇంచార్జ్ మంచి రాజేష్,శక్తి కేంద్రం ఇంచార్జ్ సుంకం ప్రశాంత్,బూత్ కమిటీ అధ్యక్షుడు ఇలా సాగరం పోషరాజు,ముత్తినేని పోషన్న,భారత సంజీవ్,సాన తిరుపతి,కప్పల మల్లేష్,చుక్క మల్లారెడ్డి,విలాసాగర్ నందయ్య,నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ పంచిత లక్ష్మణ్,కప్పల నరేష్,సీపిరిసెట్టి మధుకర్,పిట్టల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే, పోలీస్ కమిషనర్ పర్యటన

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురు మామిడి మండలంలో గురువారం రోజున జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బారాయుడు పాల్గొంటారని తెలిసింది. ఇందులో భాగంగా చిన్న ముల్క నూర్ గ్రామంలో ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 20సీసీ కెమెరాల ప్రారంభోత్సవంతో బాటు సీతారాంపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన నూతన తరగతి గది ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయంలో జరిగే మండల జనరల్ బాడీ, సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొంటారని మండల అభివృద్ధి అధికారి తెలిపారు. మండలంలో ఒకే రోజు మూడు కార్యక్రమాల నిర్వహణ ఉండటంతో ఏర్పాట్లలో అధికారులు, ప్రజాప్రతినిధులు బిజీ బిజీగా ఉన్నారు.

## గొర్ల కాపర్లు నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీపీ రమాదేవి

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం గొర్లకు మేకలకు నట్టలు తయారు కాకుండా ముందస్తుగా ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేస్తుందని గొర్ల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అన్నారు.బుధవారం కోనరావుపేట గ్రామంలో 3653 గొర్రెలకు 324 మేకలకు నక్కల నివారణ మందులను పంపిణీ చేసినట్లు పశువైద్యాధికారి అజారుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూసుమట్ల రవీందర్రెడ్డి సిబ్బంది వేణులతో పాటు గొర్ల కాపరులు,ప్రజలు పాల్గొన్నారు.

## నటల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలలి

### ఎలిగేడు సర్పంచి బూర్ల సింధుజ

ఎలిగేడు,ప్రభాతవార్త :



గొర్లకు మేకలకు నట్టల వ్యాధులు ప్రబలకుండా తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా నక్కల నివారణ మందులను పంపిణీ చేస్తుందని గొర్ల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని ఎలిగేడు సర్పంచి బూర్ల సింధుజ అన్నారు. బుధవారం ఎలిగేడులో 720 గొర్రెలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు పశువైద్యాధికారి పశువైద్యాధికారి ఝూన్సి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి కె.వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచ్ మండిగ రాజనర్సయ్య,గోపాలమిత్ర సంఘం పాల్గొన్నారు.

## కంటివెలుగును ప్రారంభించిన ఎంపిపి

చొప్పదండి ప్రబాతవార్త:

మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న కంటివెలుగును ఎంపిపి చిలుక రవీందర్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన కంటివెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పిడి సౌజన్య శ్యాంసుందర్ రెడ్డి, ఉపసర్పంచ్ శేఖర్, కార్యదర్శి నాగరాజు, బిఆర్ఎస్ అద్యక్షులు రఘుపతి రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బీసవేణి రాజశేఖర్, బిఆర్ఎస్ ఎస్సి సెల్ నాయకులు నందు, వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు, పంచాయితి పాలక వర్గం రైతులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

## ఘనంగా ఐఏఎస్ ఆఫీసర్ పరికిపండ్ల నరహరి జన్మదిన వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవుడు ఐఏఎస్ ఆఫీసర్ పరికిపండ్ల నరహరి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఓదెల మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. బంధుమిత్రులు తరపున ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు మేర్గ భీష్మాచారి, క్యాథం వెంకటేశ్వర్లు, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, తుమ్మ మధు, రాజేందర్, రాజేంద్ర ప్రసాద్, మిత్రబృందం పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 16

ఓదెల, ప్రభాత వార్త:

తెలంగాణ మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష - 2023 పరీక్ష తేది ఏప్రిల్ 16న జరుగుతుందని ఓదెల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి. జావిద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... 6,7,10వ తరగతి (మిగిలిన సీట్లు కొరకు) దరఖాస్తు చేసుకొన్న వారికి ఏప్రిల్ 16న పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో ఉత్తమ బోధన - ఉత్తమ ఫలితాలు, ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫాంలు, నీట్, ఐఐటి పోటీ పరీక్షలకు సంసిద్ధం చేయడం, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుట, శాశ్వతమైన మంచి భవనం, ఆట స్థలం, సైన్స్ ల్యాబ్, కె యాన్ ప్రొజెక్టర్ రూమ్, కంప్యూటర్ రూమ్‌తో విద్యార్థులను నేటి సమాజానికి తగిన విధంగా రూపొందించే అద్భుత మేధస్సు గల ఉపాధ్యాయ బృందం కలదని తెలిపారు.

## నవాబుపేట పద్మశాలి కుల సంఘ నూతన కమిటీ ఎన్నిక

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో బుధవారం రోజున జరిగిన పద్మశాలి కుల సంఘ నూతన కమిటీ ఎన్నికల్లో గ్రామశాఖ అధ్యక్షుడిగా ఎన్.ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా కొండి మల్లేశం, కార్యదర్శిగా మంచిల్ల మహేందర్, కోశాధికారిగా గోవిందు రవీందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పద్మశాలి మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వంగర మల్లేశం, మంచికట్ల కనుకయ్యలు తెలిపారు. వీరు మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులతో బాటు గౌరవ అధ్యక్షులు, సహ అధ్యక్షులు, గౌరవ సలహాదారులను కూడా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల కమిటీ నాయకులు ఎన్.ఎం వెంకటేశం, భక్తుల రాజేశం తదితరులు పాల్గొన్నారు. తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న పద్మశాలి కుల బాంధవులకు నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు

-- పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన ఉప సర్పంచ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండలంలోని మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ జన్మదిన వేడుకలు గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఇనుకొండ జితేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్, అనిల్ గౌడ్ కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. యువ నేతగా గ్రామానికి, పార్టీకి మరిన్ని సేవలు అందించాలని, మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

-- పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు



పంపిణీ....

తన పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులకు ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. గ్రామాన్ని నిత్యం ఆనందంగా ఉంచని తెలిపారు.

-- అంగన్‌వాడీ కేంద్రంలో వేడుకలు....

మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ జన్మదినం వేడుకలను మన్నెంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అరటి పండ్లు, కోడిగుడ్లు అందించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు సాయిల్ల కొమురయ్య, మల్లాపూర్ సర్పంచ్ మామిడి సతీష్, గుర్రం జగదీష్, బూడిద కిషోర్, దరిపల్లి వేణుకుమార్, సుధగోని సదయ్య, బీనపల్లి సంపత్, గికురు రమేష్, గొల్ల సాయి, ఆసోద సాయి, గట్టుగారి నాగేంద్ర, బీనపల్లి రాజు, బీనపల్లి రాకేష్, తునికి రాకేష్, బీనపల్లి అజయ్, గొల్లె గణేష్, పొరునంది అభిషేక్ తదితులు ఉన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి పెండ్లీ కానుకగా సర్పంచ్ ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన కళ్యాణపు వజ్రమ్మ శంకర్ ల కుమార్తె శిరీష వివాహం బుధవారం అదే గ్రామ ఫంక్షన్ హాల్ లో జరుగగా గ్రామ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్ రెడ్డి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అనంతరం పెండ్లీ కానుకగా 5016 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

## పేదల కడుపు కొట్టి పెద్దలకు పంచడమే బిజేపి నైజం

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం పేదల కడుపుకొట్టి పెద్దలకు పంచడమే నైజంగా పనిచేస్తుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు సిలెండర్‌ధరల పెంపుదలపైఆయన స్పందించారు. కేంద్ర బిజేపి ప్రభుత్వం ప్రజలనేత్తిన గుదిబండల తయారైందని అన్నారు. 2014 లో 400 రూపాయలు ఉన్న సిలెండర్ నేడు 1155 రూపాయలకు పెరిగిందని ఆవేదన చెందారు.సిలెండర్ ధర పెంచడానికి కారణమెంటో కేంద్ర ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలను సామాన్యునికి అందుబాటులో ఉండేలా తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రులు స్మృతి ఇరాని, నిర్మాలా సీతారామన్ గ్యాస్ ధరల పెంపుపై తక్షణమే స్పందించాలని కోరారు.

## వీధి కుక్కల నుండి రక్షణపై అవగాహన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని పలు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సీడీఎంఏ, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ల ఆదేశాల మేరకు వీధి కుక్కల నుండి రక్షణపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సానిటరీ ఇన్స్పెక్టర్ డి.గజానంద్ మాట్లాడుతూ వీధి కుక్కల రక్షణ కొరకు విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించమన్నారు. విద్యార్థులకు కుక్కల నుండి రక్షణకై కరపత్రాలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, మెప్మా టీఎంసీ సంధ్య, సీఓ శివకుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల కళ్ళల్లో వెలుగు నింపే అందుకే కంటి వెలుగు శిబిరాలు జూలపల్లి ఎంపీపీ రమాదేవి


ఎలిగేడు,ప్రభాతవార్త :



గ్రామాల్లో కంటి వ్యాధులతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్న వృద్ధుల్లో వెలుగులు నింపే అందుకే తెలంగాణ ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అన్నారు. బుధవారం కాచాపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు, సర్పంచి బంటి ఎల్లయ్య,ఎంపీటీసీ చైర్మన్ కంది చుక్కారెడ్డి, జూలపల్లి వైద్యాధికారి సంపత్‌రెడ్డి,ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దాసరి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి ఎంపిటిసి శ్రీనివాస్ తమ్ముడు వెంకటేష్ - శివతేజ లవివాహానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, గొల్లపల్లి ఎంపిటిసి గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, బోడకుంట నరేష్, పసెట్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సాయన్న మృతికి సంతాపం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి. సాయన్న మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వారి నివాసానికి వెళ్ళి తీవ్ర సంతాపం వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సాయన్నతో తనకున్న మంచి అనుబంధాన్ని గుర్తుకు చేశారు. సాయన్న మృతి తీరని లోటని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్, సిలిండర్ ధర పెంచడం ప్రజల నడ్డి విరచడమే

**-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్, సిలిండర్ ధర పెంచడం ప్రజల నడ్డి విరచడమేనని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సంక్షేమం గురించి కేంద్ర ప్రభుత్వం ఏరోజు ఆలోచించదని అందుకే నిత్యావసర వస్తువైన సిలిండర్, గ్యాస్ ధరను ఆకాశాన్నంటే విధంగా పెంచిందన్నారు. ఇందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 3న జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో , నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 8న మహిళ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా మహిళలను ఇబ్బంది పెట్టే విధంగా సిలిండర్ ధరను బిజెపి పెంచిందన్నారు. బిజెపి ప్రభుత్వ మంటేనే అంబాని, ఆదానీలకు కార్పొరేట్‌లకు కొమ్ముకాసే ప్రభుత్వమని తెలిపారు. సిఎం కెసిఆర్ మహిళల కోసం అన్ని విధాల పథకాలు ప్రవేశపెట్టి, మహిళల అభివృద్ధికి తొడ్పడుతూ ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకుగా, ఒక అన్న య్యగా, ఒక మేనమామగా కెసిఆర్ తెలంగాణ మహిళల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారాన్నారు. రూ.400 సిలిండర్ ధరను రూ.1200కు పెంచి అంబానీ, అదానీల కేంద్ర ప్రభుత్వాన్ని త్వరలోనే కెసిఆర్ ప్రభుత్వం గద్దె దించుతుందన్నారు. దేశవ్యాప్తంగా కెసిఆర్ తెలంగాణ మోడల్ సంక్షేమ ప్రభుత్వాన్ని 2024లో కేంద్రంలో ఏర్పాటు చేస్తామని, ఈనెల 3న సిలిండర్ ధర పెరుగుదలను నిరసిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్, మంత్రి హరీష్ రావుల ఆధ్వర్యంలో ఆరోగ్యశాఖ, పంచాయతీ రాజ్, పోలీస్ శాఖ వారు సిపిఆర్‌పై అవగా హన కార్య క్రమాలను ఈనెల 3,4, రోజులలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొన్నటి వరకు రాష్ట్రంలో అత్యధికంగా బీడు భూములు ఉన్న వాటికి నిండుగా సాగునీరు అందించి రాష్ట్రాన్ని సశ్యాశ్యామలంగా చేర్చిన అపార భగీరథుడు కెసిఆర్ అని అన్నదాతలకు అండగా నిలిచారాని తెలిపారు.




## దళిత బంధు యాప్‌లో యూనిట్ వివరాలు నమోదు చేసుకోవాలి

**- ఎస్సీ కార్పోరేషన్ ఈడి నాగార్జున**

హుజూరాబాద్, ప్రభాతవార్త :




దళిత బంధు పథకం ద్వారా యూనిట్లను పొందిన లబ్దిదారులు మొబైల్ యాప్‌లో వివరాలను నమోదు చేసుకోవాలని ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగార్జున తెలిపారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జమ్మికుంట అర్బన్, రూరల్ మండలాలకు చెందిన దళిత బంధు లబ్దిదారుల యూనిట్ల వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దళిత బంధు లబ్దిదారులు దళిత బంధు యాప్‌లో తమ ఫోటో, వాహన రిజిస్ట్రేషన్ వివరాలను అప్లోడ్ చేయాలని అన్నారు. వివరాలు నమోదు చేయడం వల్ల దళిత రక్షణ నిధి ద్వారా లబ్ది పొందవచ్చునని తెలిపారు. ఏమైన ప్రమాదాలు సంభవించిన వెంటనే రక్షణ నిధి ద్వారా సహాయం అందించడం జరుగుతుందన్నారు. లబ్దిదారులు విధిగా యాప్‌లో వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు జమ్మికుంట అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 211 లబ్దిదారులు యాప్‌లో వివరాలను నమోదు చేసుకున్నారని ఆయన తెలిపారు. మార్చి 3న హుజూరాబాద్ అర్బన్, రూరల్ మండలాలకు చెందిన లబ్దిదారుల వివరాలను యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ప్రత్యేక అధికారి సురేష్, జమ్మికుంట ఎంపిడివో కల్పన, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎంపివిలు సిరాజ్, మక్సూద్ పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణంకు భూమి పూజ

**ప్రభావిత గ్రామాల అభివృద్ధికి సింగరేణి ముందుంటుంది-ఎస్ఓటూ జీయం**

రామగిరి,మార్చి01,ప్రభాతవార్త



సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రభావిత గ్రామం పన్నూరు గ్రామంలోని ప్రజల సౌకర్యాల దృష్ట్యా మరుగుదొడ్ల నిర్మాణంలకు భూమి పూజల స్థానిక సర్పంచ్ అల్లం పద్మతో కలిసి ఆర్జీ3 ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి నిర్వహించారు. బుధవారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ విస్తరణలో భాగంగా నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా గ్రామ సర్పంచ అల్లం పద్మ విన్నవించిన పలు ప్రజల సౌకర్యాల్లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం ఉందన్నారు. ఈక్రమంలో పన్నూరు గ్రామంలోని మూడవ వార్డులో ఒకటి, అదే విధంగా పన్నూరు క్రాస్ రోడ్డు వద్ద ఒకటి మరుగుదొడ్డిల నిర్మాణాలకు భూమి పూజలను సర్పంచ్‌తో కలిసి ఎస్ఓటూ జీయం చేశారు. ఈసందర్భంగా ఎస్ఓటూ జీయం మట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రభావిత గ్రామాల అభివృద్ధికి ఎల్లాప్పుడు ప్రత్యేక శ్రద్ధతో ముందుటుందన్నారు. అందులో భాగంగానే రూ.30లక్షలతో ఈమరుగుదొడ్ల నిర్మాణంమని అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారధ, వైస్ ఎంపిపి కాపురబోయిన శ్రీదేవి, ఎంపిటీసీ చిందం మహేష్, ఆర్జీ3 సివిల్ విభాగం ఇంచార్జి ఎస్ఈ పద్మరాజు(డీజీయం) పర్సనల్ డిజియం విలాస్ శ్రీనివాస్ పొద్దారు, ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామంలోని తదితర నాయకులు లావణ్య, ప్రసాద్, సంబంధిత కాంట్రాక్టర్ తదితరులున్నారు.

## అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని విన్నపం

రామగిరి,మార్చి01,ప్రభాతవార్త



మండలంలోని ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న టీచర్ల, కేంద్రాల హెల్పర్ల వివిధ సమస్యలను పరిష్కరించాలని మండల తాహసీల్దార్ చల్లా రాంమోహన్‌కి సీఐటీయూ ఆధ్వర్యంలో విన్నవించారు. బుధవారం రామగిరి మండలంలోని అంగన్ వాడీ టీచర్ల, కేంద్రాల హెల్పర్లతో సీఐటీయూ నాయకులు సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారి సమస్యలు లేబర్స్ కోడ్స్ రద్దుచేయాలని, గ్రాట్యుటీ చెల్లించాలని, అందరికి సమాన వేతనం, తదితర 20 డింమాడ్లతో కూడిన వినతిపత్రంను తాహసీల్దార్ చల్లా రాంమోహన్‌కి సీఐటీయూ ఆధ్వర్యంలో అందించారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, అంగన్ వాడీ టీచర్ల, కేంద్రాల హెల్పర్లు వనజరాణి, సంగ్మాబాయ్, స్వప్న, సుర్మా, సులోచన, రమాదేవి, తదితరులున్నారు.

## కలెక్టర్ ముట్టడిని జయపద్రం చేయాలి

**సిఐటీయు ఉపాధ్యక్షుడు మూషం రమేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి జిల్లా సిఐటీయు ఉపాధ్యక్షుడు మూషం రమేష్ అన్నారు.బుధవారం పట్టణంలోని సిఐటీయు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మూషం రమేష్ మాట్లాడుతూ మార్చి 3న కలెక్టరేట్ ఎదుట అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహించడం జరుగతుదని అంగానాన్వాడి ఉద్యోగులు పాల్గొన్ని విజయవంతం చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సమస్యల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని అన్నారు. కనీస వేతనాలు అమలు కావడం లేదని అన్నారు.ఉద్యోగులకు అమలువుతున్నటువంటి అన్ని రకాల బెనిపిట్స్ అమలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కోడం రమణ,శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ సామల కవిత, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో మహిళల భద్రతపై అవగాహాన

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో చొప్పదండి పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రతపై ఫోక్స్ కేసులపై అవగాహాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ గోపతి రవీందర్ విద్యార్థులకు అవగాహాన కల్పించారు. ప్రతి విద్యార్థి బాధ్యతయుతంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల కలలను నిజం చేయాలని అన్నారు. కొందరూ యువతి యువకులు చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని అన్నారు. చెడు వ్యసనాలకు బానిసలు అయితే భవిష్యత్తు కోల్పోతారని సూచించారు. ప్రతి విద్యార్థి చదువుపై ఏకగ్రతను సాధించాలని అన్నారు. అనంతరం వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేంద్రావారి, కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## భవిత సెంటర్, పాఠశాల ఆకస్మిక తనిఖీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలోని మండల వనరుల కేంద్రన్ని,భవిత సెంటర్,పాఠశాలలను డిఈవో రమేష్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు.నోట్స్ బుక్స్ గోదాం,స్టాక్‌ను రికార్డులను పరిశీలించారు.డిఈవోకు పుష్పగుచ్చాం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎఫ్ఎల్ ఎన్ అమలు తీరును పరిశీలించారు. అనంతరం డిఈవో మాట్లాడుతూ పాఠశాల అవరణ లో పరిశుభ్రత పాటించాలని తెలిపారు.విధి నిర్వహణలో ఎవరు అలసత్వం చేయరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో రఘుపతి,ఎన్టి బుక్స్ ఇంచార్జి లక్ష్మీనారయణ, భవాని, విష్ణు, సలీం,సత్యం తదితరులు పాల్గొన్నారు.

## లొంకకేసారం సర్పంచ్‌కి సానుభూతి తెలిపిన కాటారం పిఏసీఎస్ చైర్మెన్ చల్లా

రామగిరి,మార్చి01,ప్రభాతవార్త

మండలంలోని లొక్కకేసారం గ్రామ సర్పంచ్ ఎండీ మంజూరు సతీమణి సలేహ బేగం ఆదివారం మరణించింది. ఈక్రమంలో బుధవారం రాత్రి కాటారం మండలం పిఏసీఎస్ చైర్మెన్ చల్లా నారాయణరెడ్డి సర్పంచ్ మంజూరును పరా మర్శించారు. మృతురాలు సలేహబేగం చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళు ర్పించారు. తదితర నాయకు లున్నారు.

# ధర్మపురి క్షేత్రంలో ఈ నెల 3నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం







## - దేవాలయంలో పూర్తయిన ఏర్పాట్లు

**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈ నెల 3న బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నందున దేవాలయంతో పాటు క్షేత్రంలో భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 3 నుండి 15 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుండగా గత సంవత్సరం కంటే ప్రస్తుతం నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని భావిస్తూ అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేశారు.

**బ్రహ్మోత్సవాల కార్యక్రమ వివరాలు...:** బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 3న దేవాలయంలో ఉదయం వేళలో అంకురార్పణ, కళష స్థాపన, వరాహ తీర్థం నిర్వహిస్తారు. స్వామివారి కళ్యాణం కోసం పుట్టబంగారం కార్యక్రమం సాయంత్రం వేళలో నిర్వహించనున్నారు. ఈ నెల 4న సాయంత్రం 6 గంటలు గోధూళి ముహూర్తాన శ్రీ స్వామివారి కళ్యాణం, ఈ నెల 5న రాత్రి 7 గంటలకు శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఊరేగింపు సేవ, ఈ నెల 6న రాత్రి 7 గంటలకు శ్రీవెంకటేశ్వరస్వామి ఊరేగింపు సేవ, ఈ నెల 7న బ్రహ్మపుష్కరిణి(కోనేరు)లో మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ యోగా నృసింహస్వామివారి తెప్పోత్సవం, డోలోత్సవం, ఈ నెల 8న శ్రీ ఉగ్రనరసింహస్వామివారి తెప్పోత్సవం, డోలోత్సవం, ఈ నెల 9న శ్రీవెంకటేశ్వరస్వామివారి తెప్పోత్సవం, డోలోత్సవం, సాయంత్రం 4 గంటలకు శ్రీలక్ష్మీనరసింహస్వామివారి దిక్షణదిగ్యాత్ర, ఈ నెల 10న సాయంత్రం 4 గంటలకు శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఉత్తర దిగ్యాత్ర, ఈ నెల 11 సాయంత్రం 4 గంటలకు శ్రీవెంకటేశ్వరస్వామివారి దక్షిణ, ఉత్తర దిగ్యాత్ర, రాత్రి 8 గంటలకు తోపోత్సవం, ఈ నెల 12న మధ్యాహ్నం 3 గంటలకు శ్రీఉగ్ర, యోగా లక్ష్మీనరసింహస్వామివారితో పాటు శ్రీవెంకటేశ్వరస్వామివారల రథోత్సవం, రాత్రి 7 గంటలకు చక్రతీర్థం, ఈ నెల 12న రాత్రి 7 గంటలకు శ్రీవెంకటేశ్వరస్వామివారి పుష్పయాగం, రాత్రి 9 గంటలకు శ్రీయోగా నరసింహస్వామివారి ఏకాంతోత్సవం, ఈ నెల 14న రాత్రి 7 గంటలకు శ్రీఉగ్రనరసింహస్వామివారి పుష్పయాగం, రాత్రి 9 గంటలకు శ్రీవెంకటేశ్వరస్వామివారి ఏకాంతోత్సవం, ఈ నెల 15న రాత్రి 9 గంటలకు శ్రీఉగ్రనరసింహస్వామివారి ఏకాంతోత్సవం. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు దేవస్థానం అధికారులు, అభివృద్ధి కమిటీ సభ్యులు గత కొద్దిరోజుల నుండి అన్ని చర్యలు తీసుకుంటున్నారు. బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, దేవస్థానం దేవాదాయధర్మాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేతతో పాటు జిల్లా అధికారులు హాజరవుతారని, బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామయ్య, దేవస్థానం ఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు.

# కొండగట్టులో ఘనంగా పవిత్రోత్సవాలు ప్రారంభం





**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగే పవిత్రోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ సాంప్రదాయ ప్రకారం గత ఏడాది కాలంగా ఆలయంలో లోపాలను ప్రాయశ్చిత్తం లోకకళ్యాణార్థం ప్రతి ఏటా పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ, ఈ నేపథ్యంలో బుధవారం శ్రీ స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయం నుండి యాగశాలకు తరలించి, పవిత్రలతో అర్చకుల ఆధ్వర్యంలో ఊరేగింపుతో యాగశాలకి ప్రవేశింపజేశారు. ఈసందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక అలంకరణ జరిపి, పుణ్యాహవాచనం, అంకురారోహణ, అఖండ దీపస్థాపన, మధ్యాహ్నం తిరుమంజనం, ఆరాధన, సాయంత్రం మంత్రపుష్పం, అగ్ని ప్రతిష్ట, హనుమాన్ చాలీసా, జలధి వాహనం, స్తపిత దేవతరాధన, తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో వెంకటేష్, ట్రస్ట్ చైర్మన్ మారుతి, ముత్యంపేట సర్పంచ్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ 2లో 101శాతం బొగ్గు ఉత్పత్తి

## - ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జీఎం ఎ.మనోహర్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త :** సింగరేణి ఆర్జీ 2 ఏరియా నుంచి 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నాటికి 77,45,000 టన్నులకు గాను 78,60,119 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిన 101శాతం సాధించినట్లు ఏరియా జీఎం ఎ.మనోహర్ తెలిపారు. బుధవారం ఆర్జీ 2 జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఫిబ్రవరి మాసంలో 7,37,700 టన్నులకు గాను 6,99,349 టన్నులతో 95శాతం బొగ్గు ఉత్పత్తి జరిపినట్లు తెలిపారు. 46,59,000 క్యూబిక్ మీటర్లకు గాను 44,12,833 క్యూబిక్ మీటర్లతో 94శాతం ఓబి వెలికి తీయడం జరిగిందని చెప్పారు. ఓసిపి 3 సిహెచ్‌పి నుంచి 7,08,262 టన్నుల బొగ్గు రవాణా జరిగిందని స్పష్టం చేశారు. అలాగే రాబోయే నెల రోజుల్లో ఇదే స్ఫూర్తితో పని చేస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఏరియా జీఎం ఎ.మనోహర్ పిలుపునిచ్చారు. అలాగే మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. ఈసమావేశంలో ఎస్ఓటూజీఎం అబ్దుల్ సలీం, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మోహన్ రెడ్డి, డిజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజీఎం సివిల్ ధనుంజయ, డిజీఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజీఎం ఐఇ మురళీ క్రిష్ణ, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, మీడియా ప్రతినిధులున్నారు.



# బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఈవో



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థినులతో మాట్లాడుతూ వచ్చే పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం వడ్డిస్తున్నారో లేదో అని అడిగి తెలుసుకున్నారు. మన ఊరు- మన బడికి సంబంధించిన పనులను పరిశీలించారు. జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా పాఠశాలకు విచ్చేసిన డిఈవో రమేష్‌ను మండల విద్యాధికారి బన్నాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుహాసిని ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి రాజన్న చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు ఆకుల శ్రీనివాస్, నగేష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవంలో పాల్గొన్న సింగరేణి డైరెక్టర్




**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త** యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న తృతీయ పుష్కరోత్సవ ప్రయుక్త బ్రహ్మోత్సవంలో సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, ఆయన సతీమణి కల్యాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో బుధవారం మంగళశాసనము, ద్వారా తోరణ ధ్వజ కుంభారాధన, చతుస్థానార్చన, వేద విన్నపాలు, సర్వ రక్షాకర సుదర్శన హవనం, 85 కలశాలతో అభిషేకం, మూల మంత్ర హవనము, నిత్య పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె.శ్రీనివాస్, ఆయన సతీమణి కల్యాణి శ్రీనివాస్, ఏరియా జీఎం ఎ .మనోహర్, ఆయన సతీమణి సవితా మనోహర్, ఆర్జీ 3 జీఎం టి.వెంకటేశ్వర్ రావు, ఆయన సతీమణి శ్రీదేవి, జీఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ ఎస్.సాంబయ్య, ఆయన సతీమణి జయశ్రీ పాల్గొన్నారు. వేద పండితులు శ్రీ జగన్నాథ ఆచార్యులు, బృందం శాస్త్రోక్తంగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యైటింక్లయిన్‌కాలనీ, పోతకాలనీలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగంలో పదవీ విరమణ తప్పదు

## - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త :** ఉద్యోగంలో పదవీ విరమణ తప్పదని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ బొగ్గు గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్మికుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా పదవీ విరమణ పొందిన కార్మికులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన కార్మికులు శేష జీవితం సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని అన్నారు. సింగరేణి పురోభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, నాయకులు, గని కార్మికులు దొరగండ్ల మల్లయ్య, దాసరి నర్సయ్య, శేషగిరి, రియాజ్, శ్యాంసన్, రాజు, కళాధర్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, వెంకటేష్, కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు పర్లపల్లి రవి, కాల్వ శ్రీనివాస్, దొమ్మేటి వాసు తదితరులున్నారు.



# రూ.5వేల కోట్లతో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రూ.5వేల కోట్లతో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాజ్యసభ ఎంపీ, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వద్దిరాజు రవి చంద్రను మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్, బిసి సంఘం జాతీయ నాయకులు ఆకుల స్వామి వివేక్ పటేల్ కోరారు. ఈ మేరకు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవన్నతో కలిసి ఎంపీ వద్ది రాజు రవి చంద్రను ఆయన కలిశారు. ఈ సందర్భంగా బొకే అందజేశారు.



# మార్చిలో బొగ్గు ఉత్పత్తికి కృషిచేస్తాం : ఏఎల్‌పి జీయం కొప్పుల

## - ఓబి తొలగింపుపై వేగంగా చర్యలు : ఆర్జీ3 జీయం టీవిరావు



**రామగిరి,మార్చి01, ప్రభాతవార్త:** దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగం సింగరేణి సంస్థ ఈఆర్థిక సంవత్సరంలో తమ ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యా సాధనకు మార్చిలో కృషిచేస్తామని, అదే విధంగా రాబోయ్యే ఆర్థిక సంవత్సరం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని ముందుగా ఉపరితగనుల్లో ఓబి తొలగించాల్సి ఉంటుందన్నారు. అందులో భాగంగా ఓబి వెలికి తీసేందుకు ప్రణాళికలబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని జీయంలు కొప్పుల వెంకటేశ్వర్లు, ఆర్జీ3 జీయం తన్నీరు వెంకటేశ్వర రావులు అన్నారు. బుధవారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఫిబ్రవరి నెలలో సాధించిన బొగ్గు ఉత్పత్తి వివరాలను ఆర్జీ3 జీయం కార్యలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఎల్పి, ఆర్జీ3 జీయంలు వివరాలను వెల్లడించారు. ఈసందర్భంగా ముందుగా ఏఎల్పి జీయం కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏఎల్పికి 1.77లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 1.44లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 81శాతం నమోదైందన్నారు. అదే విధంగా ఓసిపి1 సైల్ బంకర్ ద్వారా 1.57బొగ్గు రవాణా చేయడం జరిగిందని పేర్కోన్నారు. అయితే అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టులో లాంగ్‌లో చిన్నచిన్న సాకేంతిక కారణాలతో ఫిబ్రవరి నెలలో బొగ్గు ఉత్పత్తిలో వెనుకబాటులో ఉండటం జరిగిందన్నారు. ఈక్రమంలో మిగిలిఉన్న లక్ష్యంను మార్చినెలలో సాధించడంకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఉద్యోగి రక్షణతో కలిసి కట్టుగా పని చేయాలన్నారు. అనంతరం ఆర్జీ3లో ఏరియాలో జనవరిలో సాధించిన బొగ్గు ఉత్పత్తి వివరాలను జీయం తన్నీరు వెంకటేశ్వర రావు వివరించారు.. ఫిబ్రవరి నెలలో ఓసిపి1కి నిర్దేశించిన 3.10లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 3.29లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 106శాతం రికార్డు స్థాయిలో నమోదై ఆర్థిక సంవత్సరంకు నిర్దేశించిన లక్ష్యంను చేరుకోవడం ఆదనియమన్నారు. అలాగే ఓసిపి2కి నిర్దేశించిన 2.80లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 2.47లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 88శాతం నమోదై మొత్తం ఆర్జీ3 ఏరియా జనవరి నెలలో 5.90లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 5.76లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 98శాతం నమోదైందని పేర్కోన్నారు. అలాగే ఓసిపి1,2లల్లోని ఉపరితల గనుల్లో ఓబి తొలగింపులో భాగంగా కంపెనీ షవల్స్, ప్రైవేట్ కంపెనీ షవల్స్ మొత్తం 54లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 42.33లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 78శాతం నమోదైందన్నారు. అదే విధంగా ఈ నెలలో 6.97లక్షల టన్నుల బొగ్గు రోడ్డు మార్గాన రవాణా చేయడం జరిగిందని పేర్కోన్నారు. మిగిలి ఆర్థిక సంవత్సరంలో చివరి నెలలో మిగిలిన బొగ్గు ఉత్పత్తిని మనమనందరం కలసికట్టుగా ప్రమాదరహితంగా సాధించేదుంకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాబోయ్యే ఆర్థిక సంవత్సరం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని ముందుగా ఉపరితగనుల్లో ఓబి తొలగించాల్సి ఉంటుంది. అందులో భాగంగా ఓబి వెలికి తీసేందుకు ప్రైయివేట్ కంపెనీలతో ప్రణాళికలబద్ధంగా వేగంగా చర్యలు తీసుకుంటున్నామని జీయం టీవి రావు అన్నారు. ఈ సమావేశంలో అధికారులు ఏరియా ఇంజనీరు పి.ఎలీషా, ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, ఆర్జీ3 సివిల్ విభాగం ఇంచార్జీ ఎస్ఈ పద్మరాజు(డీజీయం) పర్సనల్ డిజీయం విలాస్ శ్రీనివాస్ పొద్దారు, ఐఈడి డిజీయం చంద్రశేఖర్, డివైపిఎం కాపూరి మారుతి, జీయం కోఆర్డినేటర్ లక్ష్మణ్, తదితరులున్నారు.

# వాహనదారులు త్రైమాసిక పన్ను చెల్లించండి

## - ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రవాణా వాహనదారులు త్రైమాసిక పన్ను తక్షణమే చెల్లించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 15 నుండి జరిపిన స్పెషల్ డ్రైవ్‌లో త్రైమాసిక పన్ను చెల్లించి దాదాపు 700 వాహనాలను సీజ్ చేయడమే కాక పన్నుతో పాటు 200 శాతం పెనాల్టీ విధించామని, వాటి ద్వారా ప్రభుత్వానికి 1 కోటి 30 లక్షల ఆదాయం సమకూరిందని, స్వచ్ఛందంగా దాదాపు 2000 వాహనదారులు త్రైమాసిక పన్ను చెల్లించాలని వీటి ద్వారా 1 కోటి 50 లక్షల ఆదాయం సమకూరిందని డిటిసి చంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని,ఇప్పటికి పన్ను చెల్లించాలని వారు తక్షణమే స్వచ్ఛందంగా ఈ సేవాలో గాని, మీ సేవలో గాని లేదా రవాణా శాఖ కార్యాలయానికి విచ్చేసి పన్ను చెల్లించాలని, లేని పక్షంలో తనిఖీల్లో పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేయడం తో పాటు 200 శాతం భారీ జరిమానా విధిస్తామని డిటిసి చంద్రశేఖర్ గౌడ్ హెచ్చరించారు.

# మెగా జాబ్ మేళా విశేష స్పందన

## - 44 కార్పోరేట్ కంపెనీలు రాక - పాల్గొన్న 3250 మంది విద్యార్థులు




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ,ఎన్ఎస్వీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా 2023కి విశేష స్పందన లభించింది.3250కి పైగా విద్యార్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు.ఇట్టి మెగా జాబ్ మేళాలో ప్రఖ్యాత 44 కార్పోరేట్ కంపెనీల హెచ్ఆర్ మేనేజర్స్ పాల్గొని విద్యార్థులకు ముఖాముఖి,మౌఖిక,గ్రూప్ డిస్కషన్,ఆన్లైన్ ఎగ్జామ్స్ కండక్ట్ చేసి సెలెక్ట్ చేయడం జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పాల్గొని రాబోయే రోజులలో ప్రైవేట్ రంగంలో అత్యధిక జాబులు ఇవ్వాలంటే ఇలాంటి ఉద్యోగ మేళాలు మరెన్నో కండక్ట్ చేయాలని,ప్రతి విద్యా సంస్థ కూడా ఇలాంటి జాబ్ మేళాను కండక్ట్ చేయడంలో ముందుండాలని అన్నారు.డిగ్రీ పట్టాలు ఇచ్చి పంపడం కంటే డిగ్రీతో పాటు ఉద్యోగాలు అందించడం అనేది ఒక మంచి ఉద్దేశ్యంతో పెట్టనటువంటి కార్యక్రమం కాబట్టి ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత యాద రామకృష్ణను అభినందించారు.ఇంత మంది యువత జాబ్ మేళాలో పాల్గొనడం చాలా సంతోషకరమని,పిల్లలను చైతన్యవంతులను చేస్తూ ఉద్యోగం పొందే విధంగా వారికి కావాల్సిన మెలుకువలను నేర్పించడమే కాకుండా ఉద్యోగుల అందించడానికి ప్రముఖ కంపెనీలను జగిత్యాల జిల్లాకు తీసుకువచ్చినందుకు గర్వంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.ఇట్టి జాబ్ మేళాలో సాఫ్ట్వేర్, మార్కెటింగ్,హెల్త్ కేర్ డిపార్ట్మెంట్స్, ఇన్సూరెన్స్, మొబైల్ కంపెనీలు లాంటి వివిధ ఉద్యోగాలకు ఇప్పటికే 750 పైగా విద్యార్థులకు ఆఫర్ లెటర్ అందించారు.ఇంకా ఉద్యోగ మేళా కొనసాగుతుంది. రేపటిలోగ సెలెక్ట్ అయిన విద్యార్థులకు పూర్తి వివరాలతో కూడిన ఆఫర్ లెటర్స్ వారి మెయిల్ ద్వారా పంపించడం జరుగుతుందని, విద్యా సంస్థల అధినేత రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్,వెంకట రమేష్, చిటికెల శ్రీనివాస్‌రెడ్డి, గోపు మునీందర్‌రెడ్డి,ప్లేస్మెంట్ ఆఫీసర్ మల్లేశం, అధ్యాపక బృందం పాల్గొన్నారు.




# ప్రభుత్వ పథకాలు,గ్రామాల స్థితిగతులపై విలేజ్ స్టడీ టూర్ : డీఆర్ఓ

## - రత్నాపూర్‌లో పర్యటించనున్న ట్రైనీ ఐఏఎస్‌ల బృందం - శ్రీధర్




**రామగిరి,మార్చి01,ప్రభాతవార్త:** గ్రామాల్లో ప్రభుత్వ పథకాల అమలు, గ్రామల స్థితిగతులు, ప్రజల ఆర్థిక విధానం, వివిధ గుణాంకాల వివరాలు, ఇతరత్రా స్థితిగతులపై పెద్దపల్లి జిల్లాలోని వివిధ గ్రామాలో విలేజ్ స్టడీ టూర్‌లో భాగంగా రత్నాపూర్ గ్రామంలో ఐదుగురు ట్రైనీ ఐఏఎస్ల బృందం అధికారులు పర్యటిస్తారని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఉప్పుల శ్రీధర్ (డీఆర్ఓ)అన్నారు. బుధవారం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలో ఎంపీడీఓ ఇనుముల రమేష్‌తో కలిసి డీఆర్ఓ శ్రీధర్ పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. శనివారం నుంచి మార్చి పది వరకు జిల్లాలోని ఆయా గ్రామాల్లో కేంద్ర యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషనర్ (యూపీఎస్సి) ద్వారా సెంట్రల్ సివిల్ సర్వీస్ ట్రైనీ ఐఏఎస్‌లగా ఏంపికైన అధికారులు విలేజ్ స్టడీ టూర్‌లో భాగంగా 25మంది అధికారులు ఐదు బృందాలుగా ఏర్పాడి పర్యటించనున్నారని తెలిపారు. ఈక్రమంలో ఒక్కొక్క బృందంలో ఐదుగురుగా ఏర్పాడి జిల్లాలోని రామగిరి మండలంలోని రత్నాపూర్‌లో, జూలపల్లిలోని కుమ్మరి కుంటలో, ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్‌లో, మంథని మండలంలోని నాగారంలో, ధర్మారం మండలంలోని పత్తిపాకలో, అంతర్గాం మండలంలోని ఆకనపల్లిలో, కాల్వశ్రీరాంపూర్ మండలంలోని లక్ష్మీపూర్‌లో, పర్యటిస్తారన్నారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామాల్లో ఐదురోజుల పాటు ఉండటం జరుగుతుందన్నారు. ఈక్రమంలో వారు ఉండటంకు అనువైన స్థలంను కూడా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అయితే పర్యటనలో ట్రైనీ ఐఏఎస్ల బృందం అధికారులు గ్రామాల్లో ప్రభుత్వ పథకాల అమలు, గ్రామల స్థితిగతులు, ప్రజల ఆర్థిక విధానం, గుణాంకాల వివరాలు, ఇతరత్రా స్థితిగతులపై అధ్యయనం చేయనున్నారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఎంపిఓ కాటం భాస్కర్, గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ, కార్యదర్శి పెండ్లి రమ్య, తదితరు నాయకులున్నారు.

# యాత్రకు వచ్చే ఆదరణను ఓర్వలేకనే దాడులు

## - రాష్ట్రంలో అంతటా అవినీతి

## - డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ



**హుజూరాబాద్, ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్ర కార్యక్రమానికి వచ్చే ఆదరణ చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని కరీంనగర్ డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం జోడో యాత్రలో భాగంగా శాలపల్లి - ఇందిరానగర్ గ్రామంలో పెద్దపల్లి డిసిసి అధ్యక్షులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట్‌లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యూత్ కాంగ్రెస్ నాయకుడిపై దాడి, భూపాలపల్లి సభపై దాడి వారి ఆరచకానికి పరాకాష్టగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులపై దాడులు చేస్తే బిఆర్ఎస్ నాయకులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఇసుక దోపిడి పోరిగిపోయిందని అన్నారు. రేవంత్‌రెడ్డి యాత్ర ఆ ప్రాంతానికి వస్తుందని తెలిసి డంపింగ్ పనులు నిలిపి వేశారని పేర్కొన్నారు. అనుమతులకు మించి ఇసుక తవ్వకాలు చేస్తున్నప్పటికి అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అక్రమంగా రోడ్లను సైతం నిర్మించుకొని ఇసుక రవాణాను చేస్తే అధికారులు చోద్యం చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి మధ్య లోపాయికారి ఒప్పందం జరిగిందని, కెటిఆర్ పర్యటన ఉన్నప్పటికి బిజెపి ఎమ్మెల్యే సభకు అనుమతి ఇవ్వడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. దొరను ఓడించాలని రాజేందర్‌ను గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. బిఆర్ఎస్ అక్రమాలపై ఇప్పటి వరకు హుజూరాబాద్ ఎమ్మెల్యే ప్రశ్నించడం లేదన్నారు. ఈటల తన అక్రమాల్లో వాటా ఇచ్చినందుకే బిఆర్ఎస్ ఆయనను ఆదలం ఎక్కించిందన్నారు. ఈటల రాజేందర్ పౌర సరఫరాల శాఖ మంత్రి ఉండగా బియ్యం స్కాంలో డబ్బులు దండుకున్నాడని అన్నారు. చీకటి ఒప్పందాలు, చీకటి వ్యాపారాలు బయటపడుతాయనే భయంతోనే ఈటల రాజేందర్ బిజెపిలో చేరారని తెలిపారు. బిఆర్ఎస్, బిజెపిలకు ప్రజలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రావు, సాయిని రవి, సుశీల, పూదరి రేణుక, శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**వేములవాడ, ప్రభాతవార్త :**
సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేములవాడ రూరల్ ఎస్ఐ నాగరాజు అన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలోని తండాలో ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో సైబర్ జాగరుక్తా దివాస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, బెట్టింగ్ ఫ్రాడ్, సెక్స్ టార్షన్, లోన్ యాప్‌ల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ లోన్, లాటరీ పేరుతో వచ్చే మెసేజ్‌లు కానీ, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు చూసి ఆశపడి మోసపోవద్దని, ఒకవేళ ఏదైనా సైబర్ మోసానికి సంబంధించి ఎన్‌సిఆర్‌పి పోర్టల్‌లో ఫిర్యాదు చేసినా లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తక్షణమే కాల్ చేయాలని సూచించారు. ప్రస్తుత కాలంలో ప్రతిఒక్కరూ స్మార్ట్‌ఫోన్లు కనీస అవసరాలయ్యాయని, బ్యాంకు ఖాతాలో ఫోన్ నెంబర్లు అనుసంధానం కావడంతో యాప్‌లు డౌన్‌లోడ్ చేసుకుని చాలామంది నగదు రహిత లావాదేవీలు కొనసాగిస్తున్నారని అన్నారు. ఓవైపు డిజిటల్ లావాదేవీలు విస్తరిస్తుండగా అంతేవేగంగా మరోవైపు సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. మొబైల్‌లో ఆటలు ఆడే సందర్భంలో వివిధ రకాల సైట్లలో మనకు అవసరమైన వస్తువులు అతి తక్కువ ధరకు లభిస్తాయని వచ్చే ప్రకటనలకు ఆకర్షితులైన వారు వెంటనే ఆ లింకులపై క్లిక్ చేస్తున్నారని, దీంతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని అన్నారు. తక్షణమే ఆ మొబైల్ నెంబర్‌కు అనుసంధానంగా ఉన్న బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బు నేరగాళ్ల పరమౌతోందని అన్నారు. విషయం తెలుసుకునే సరికి సొమ్ము ఖాళీ కావడంతో బాధితులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రస్తుత రోజుల్లో అనేక సైబర్ మోసాలు బాగా పెరిగాయని వీటి నుంచి బయటపడేందుకు ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ప్రజలను కోరారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ రూరల్ మండలం పోశెట్టిపల్లి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కోఆర్డినేటర్ గుండా థామస్ మాదిగ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపట్టి 29 సంవత్సరాలు గడుస్తున్నా మాదిగ బిడ్డలు అనేకులు జాతి కోసం ప్రాణ త్యాగాలు చేసినా పట్టించుకోని ప్రభుత్వాలు బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు వర్గీకరణ పార్లమెంట్‌లో అమలు చేయకపోవడం మాదిగ ఉపకులాలను మోసం చేసి అవమానపరిచినట్లుగా భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ చేసి జాతి కోసం అమరులైన మాదిగ బిడ్డల ఆశయాలు నిలబెట్టాలని అదే వారికి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. వర్గీకరణ చేపట్టకపోతే రానున్న రోజుల్లో ఓటు ఊపంతో బిజెపికి గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల కన్వీనర్ మ్యాకల బాబు, మ్యాకల ఇస్సాకు, పూదూరు పోచయ్య, లేగల రాజమల్లు, పూదూరి దేవయ్య, గుండ మల్లేష్, మ్యాకల శంకర్, గుండ మహేందర్, భూమయ్య, లక్ష్మణ్, జీవన్, కిరణ్, రత్నం, సంతోష్, శంకర్, కాసీం, పోచయ్య, ఎల్లయ్య, పౌలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి



**చందుర్తి, ప్రభాతవార్త :**
గ్రామాల్లోని అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తామని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామానికి మండల పరిషత్ నిధుల ద్వారా గౌడ సంఘం, మాల సంఘం భవనం వద్ద రెండు బోర్లు మోటార్‌కు సుమారు రెండున్నర లక్షల రూపాయలతో ఏర్పాటు చేసే పనులకు బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనుల కోసం స్థానిక ఎమ్మెల్యే రమేష్‌బాబు ప్రత్యేక నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. మండల పరిషత్ నిధుల ద్వారా గతంలో ఎలుకబాయి వద్ద కమ్యూనిటీ టాయిలెట్స్‌కు నిధులను కేటాయించగా వాటిని పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే ఎమ్మెల్యే రమేష్బాబు సహకారంతో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గట్టు లక్ష్మీనారాయణ, ఎంపిటిసి పెగ్గర్ల రమేష్‌రావు, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు బైరగోని రమేష్, ఈర్లపల్లి రాజు, వార్డు సభ్యులు సాగర్, సతీష్, గౌడ సంఘం అధ్యక్షులు బొడిగె దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన నోడల్ అధికారి



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండల ఏంద్రంలో ప్రాథమిక పాఠశాలను మండల నోడల్ అధికారి బోయినపల్లి తిరుపతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మౌళిక భాషా గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల చందుర్తి ఉన్నత పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, నోడల్ అధికారి బోయినపల్లి తిరుపతి అన్ని తరగతులను పరిశీలించి భాషపైన గణితం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చందువులో పాఠశాలలను మండలంలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ప్రతి తరగతికి పీరియడ్ ప్లాన్‌ను బోధనోపకరణాలు విధిగా ఉపయోగించాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిపై దాడి శోచనీయం

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామస్వామి



**చందుర్తి, ప్రభాతవార్త :**
భూపాలపల్లిలో హాత్ సే హాత్ జోడోయాత్రలో రేవంత్‌రెడ్డి పాదయాత్ర కార్యక్రమంలో మాట్లాడుతున్న సందర్భంలో బిఆర్ఎస్ నాయకులు దాడి చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి బుధవారం ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నతమైన స్థానంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ రథసారథి రేవంత్‌రెడ్డి పైన దాడి చేయడం శోచనీయమన్నారు. మేము మా పార్టీ నాయకులు కనుక ప్రతిదాడి చేస్తే ఏ ఒక్క బిఆర్ఎస్ నాయకుడు కూడా రోడ్లపై తిరగలేరని హెచ్చరించారు. రాజకీయంలో ఉన్న సందర్భంలో ఒకరికొకరు విమర్శించుకుంటారు తప్ప దాడులు చేసే సంస్కృతిని ప్రోత్సహించడం ఏంటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో దాడులకు ఎక్కువగా పాల్పడుతున్నారని ఈ పద్ధతి మార్చుకుంటేనే బాగుంటుందన్నారు. లేకుంటే రానున్న రోజుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం పతనం కావడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం, బొజ్జ మల్లేశం, దారం చంద్రం, దెబ్బటి వెంకన్న, ఉలిసే ఆంజనేయులు, చేకుట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం



**రుద్రంగి, ప్రభాతవార్త :**
రుద్రంగి పాఠశాలలో నీటి సమస్యపరిష్కారానికి కృషిచేస్తామని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బుర్ర తిరుపతి తెలిపారు. బుధవారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాఠశాలలో మధ్యాహ్న భోజనం, ఇతర నీటి అవసరాలకు, విద్యార్థినీ విద్యార్థులకు తాగునీటి కొరకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రజా ప్రతినిధులు, ఎస్ఎంసి చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు వెంటనే సమస్య పరిష్కరించి ప్రతిరోజు మంచినీటి సరఫరా జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వైస్ ఎంపీపీ పీసరి చిన్నభూమయ్య చేతుల మీదుగా 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, అభ్యాస కరదీపికలు అందించారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు జక్కు వంశీ, ఎస్ఎంసి చైర్మన్ బుర్ర తిరుపతి, హెచ్ఎం మోహన్, ఉపాధ్యాయులు యం.స్వప్న, జి.మహేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గల్ఫ్ ఏజెంట్‌పై కేసు నమోదు

**వేములవాడ, ప్రభాతవార్త :**
విదేశాలకు పంపిస్తానని డబ్బులు వసూలు చేస్తూ ప్రజలను మోసగిస్తున్న గల్ఫ్ ఏజెంట్‌పై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. వేములవాడ పట్టణానికి చెందిన చెటుకూరి నరేష్ అనే వ్యక్తి ఉపాధి కొరకు నిరుద్యోగులను దుబాయ్ దేశానికి పంపిస్తానని నమ్మించి వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి వారిని మోసగించడమే కాకఉండా తాను రిపోర్టర్ అని బెదిరిస్తున్నాడని ముగ్గురు బాధితులు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నరేష్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే నిర్భయంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని డీఎస్పీ తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే క్రిమినల్ కేసులు

**వేములవాడ, ప్రభాతవార్త :**
అక్రమ ఇసుక రవాణాలకు పాలనపడితే క్రిమినాల్ కేసులు నమోదు చేస్తామని పట్టణ ఇన్స్‌పెక్టర్ వెంకటేష్ తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా నిర్మూలించుటకు ఇసుక రవాణా చేస్తున్న ప్రతి ట్రాక్టర్‌పై కేసులు నమోదు చేస్తున్నామని, రెండవ సారి కేసు నమోదు అయిన వాహన డ్రైవర్ మరియు యజమానులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తామని, మూడవసారి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారి వాహనాలు సీజ్ చేసి జప్తు చేయడం జరుగుతుందన్నారు.

# ఎడ్ల కొట్టాలుగా మారిన డబుల్ బెడ్ రూం ఇండ్లు

**- చెరువును వెంటనే మరమ్మత్తు చేయాలి**

**- తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర అధ్యక్షులు దాసరి భూమయ్య**

సైదాపూర్, ప్రభాతవార్త :



సైదాపూర్ మండలం ఎలాబోతారం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎడ్ల కొట్టాలుగా మారాయని తీన్మార్ మలన్న టీం రాష్ట్ర అధ్యక్షులు దాసరి భూమయ్య అన్నారు. బుధవారం మండలంలోని ఎలాబోతారం గ్రామంలోని డబుల్ బెడ్ రూం ఇండ్లు, సైదపూర్ మండల కేంద్రంలోని తుమ్మల చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దాదాపు 42 డబుల్ బెడ్ రూం ఇండ్లు పిల్లర్లకే పరిమితం కావడం సిగ్గుచేటని అన్నారు. ఇండ్ల నిర్మాణాలను మధ్యలో నిలిపి వేయడంతో ఎడ్ల కొట్టాలుగా మారిపోయాయని ఆయన అన్నారు. ఇండ్ల నిర్మాణాలను చేపట్టి ఏండ్లు గడుస్తున్న నేటి పూర్తి కాలేదని అన్నారు. నీటితో కళకళలాడాల్సిన తుమ్మల చెరువు కట్ట తెగిపోవడంతో వందల ఎకరాలకు నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కట్ట తెగిపోవడంతో చెరువు కింద ఉన్న చెరువులు సైతం దెబ్బ తిన్నాయన్నారు. కట్ట నిర్మాణం వెంటనే చేపట్టకపోతే సాగు నీరందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా చెరువులను పునరుద్దరిస్తామని ప్రగాల్బాలు పలికి టిఆర్ఎస్ పార్టీ అధికారంలో వచ్చిందని ఆయన అన్నారు. ప్రారంభించిన పనులను సైతం పూర్తి చేయలేని అసమర్థపు ఎమ్మెల్యే ఉంటే ఎంత లేకపోతే ఎంత అని విమర్శలు గుప్పించారు. ఇప్పటికైన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలను చేపట్టి నిరుపేదలకు అందించాలని, వెంటనే తుమ్మల చెరువు మరమ్మత్తులను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అఖిల్ పాషా, నాగరాజు, టీం సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.




మంత్రి కెటిఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ పిలుపులో భాగంగా విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ 49వ డివిజన్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీలకు 15వేల రూపాయల విలువజేసే పరీక్ష ప్యాడ్స్, కంపక్స్ బాక్స్‌లు, పెన్నులను బుధవారం పంపిణీ చేశారు. భవిష్యత్‌లో ఇంకా విద్యార్థులకు ఏం సహకారం కావాలన్న విహెచ్ఆర్ ఫౌండేషన్ ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.భవానీ, స్థానిక విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం లుర్ధు మేరీ, పద్మ, భవానీ, రాజేశ్వరీ, అన్నపూర్ణ, సంపత్ రావు, శ్రీనివాస్, ఖాజామియా తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి స్పెల్ బీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.




హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో అక్షర నిర్మాణ్ ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పెల్ బీ పోటీల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన బొజ్జ అక్షర, కూన వరుధి, ఉట్నూర్ చక్రిక, కొమురవెల్లి కార్తీక్, చిట్టేటి వర్షిణి, ఎనగందుల సాత్విక్ తేజలు అద్భుత ప్రతిభ కనబరిచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ట్రస్మా అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు హాజరై మెడల్స్‌తో సత్కరించి, షీల్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ విద్య తప్పనిసరని, పెరుగుతున్న పోటీని ఎదుర్కొని విజయం సాధించేలా పద పరిజ్ఞాన పెంచుకోవడానికి లాంటి స్పెల్ బీ పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గంలోని అందుగులపల్లి గ్రామంలో బుధవారం ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా 8లక్షల రూపాయలతో పలు అంతర్గత సిసి రోడ్ల నిర్మానానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, రైతు సమితి మండల అధ్యక్షుడు అనంత రెడ్డి, సర్పంచ్ శారద శ్రీనివాస్, ఎంపిటిసి లక్ష్మణ్, ఉప సర్పంచ్ తలారీ స్వప్న సాగర్, గ్రామ శాఖ అధ్యక్షుడు దామ సదయ్య, రైతు సమన్వయ సమితి గ్రామ కో ఆర్డినేటర్, నాయకులు అంజి బాబు, స్వరూప తిరుపతి, సదయ్య, రాజేష్, మల్లయ్య, నారాయణ, చంద్రయ్య, భీమయ్య, స్వామి, చంద్రయ్య, మహమూద్ అలీ, గ్రామ పాలక వర్గం, గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## తెలంగాణ సర్కారు నిర్లక్ష్యం వల్లనే వేతన సవరణ జరగడం లేదు

పెద్దపల్లి, ప్రభాతవార్త.




తెలంగాణ సర్కారు నిర్లక్ష్యం వల్లనే వేతన సవరణ జరగడం లేదని తెలంగాణ రాష్ట్ర పవర్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు అన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా బుధవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో పెద్దపల్లి డివిజన్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ రామానుజం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో, బంగారు తెలంగాణ నిర్మాణంలో విద్యుత్ ఉద్యోగుల పాత్ర కీలకమైందని, రైతులకు ఉచిత కరెంట్ సరఫరా చేయడం కోసం పగలు, రాత్రి కష్టపడుతున్నారని, ప్రాణాలను ఫణంగా పనెట్టి పని చేస్తున్న ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ వెంటనే వేతన సవరణ చేపట్టి వేలాది మంది ఆశలను నెరవేర్చాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శనం మాట్లాడుతూ ఉద్యోగులకు వేతన సవరణ హక్కు అని, ప్రస్తుత సమాజంలో జీవన వ్యయం పెరుగుతున్నందున వేతన సవరణ ఆవశ్యకమని గుర్తు చేశారు. ఈ ధర్నాలో కన్వీనర్ ప్రభాకర్, కో కన్వీనర్ రవీందర్, నాయకులు రాజ్ కుమార్, కరుణాకర్, తిరుపతి, వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## డిస్ట్రిబ్యూటర్ కాలువ వద్ద చెత్త వేయకండి

**చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి**

**ఎస్సారెస్పీ వర్క్ ఇన్స్‌పెక్టర్ దాది మహేష్**

పెగడపల్లి - ప్రభాతవార్త :



ఎస్సారెస్పీ ప్రధాన కాలువ నుండి డి76,77 డిస్ట్రిబ్యూటర్ కాలువలకు నీరు వచ్చే దగ్గర కొందరు వ్యక్తులు చెత్త వేసి కెనాల్ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని, నందగిరి శివారులో ఉన్న డిస్ట్రిబ్యూటర్ కెనాల్ ప్రారంభంలో చెత్త వేయవద్దని ఎస్సారెస్పీ వర్క్ ఇన్స్‌పెక్టర్ దాది మహేష్ రైతులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ప్రధాన కాలువ నుండి డిస్ట్రిబ్యూటర్ కాలువ ప్రారంభంలో ఉన్న చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ డి76, 77 కెనాల్ పెగడపల్లి, వెంగళాయిపేట మీదుగా లింగాపూర్ వరకు సాగునీరు అందిస్తుందన్నారు. కెనాల్ మొదట్లో చెత్త వేయటం వలన చివరి ఆయకట్టు గ్రామాలకు నీరు అందటం లేదని, నీరు పోలాల గుండా వృధగా వెళ్లి పెగడపల్లి, వెంగళాయిపేట చెరువులోకి వెళ్తున్నాయన్నారు. వార బంధీ ద్వారా సాగు నీరు అందిస్తున్నామన్నారు. రైతులకు ఆవసరాలు ఉంటే ఎస్సారెస్పీ అధికారులకు సంప్రదించాలని వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

## ఆధారాలతో ఆరెంద బాగోతం బయట పెడుతాం

**- బాధితుడు బోరగల్ల రాణా ప్రతాప్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తాను కొనుగోలు చేసిన స్థలంలోనే ఇంటిని నిర్మించుకుంటున్నానని, తనపై వ్యక్తిగత కక్ష్యతో ఆరెంద వెంకటస్వామి చేసిన ఆరోపణలో ఎలాంటి నిజం లేదని బోరగల్ల రాణా ప్రతాప్ స్పష్టం చేశారు. బుధవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బండారి కుంటలో ఉంటున్న ప్రస్తుత దళితులు 1932లో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన భూమిలో ఉండగా, ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమి కొల్పోయిన దళితులకు ప్రస్తుత బడారి కుంటలోని సర్వే నెంబర్ 1లో కొనుగోలు చేసి, కళాశాల వద్ద భూమి నష్టపోయిన 86 మంది దళితులకు నష్టపరిహారం కింద ఆ భూమిని పంపిణీ చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి భూమి పొందిన బొంకూరి లస్మయ్య 1957వ సంవత్సరంలో అప్పుడున్న గ్రామ పంచాయతీ నుంచి అనుమతులతో నిర్మించుకున్న ఇంటిలో నివాసముంటున్నారని, అయితే వారు ఉద్యోగత రిత్యా గత 15 సపంవత్సరాలుగా గోదావరిఖనిలో ఉంటున్నారని, పెద్దపల్లి మున్సిపల్ పరిధి బండారి కుంటలో శిథిలావస్థకు చేరుకున్న బొంకూరి లస్మయ్య ఇంటిని తాను కొనుగోలు చేసి నూతనంగా ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్న క్రమంలో వెంకటస్వామి అడ్డుకుంటూ తనపై అసత్యపు ప్రచారాలు చేస్తూ అధికారులకు తప్పుడు ఫిర్యాదు చేస్తూ తప్పుదోవ పట్టిస్తున్నాడని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుడిగా చెలామణి అవుతూ ఆరెంద వెంకటస్వామి చేస్తున్న అక్రమ బాగోతాలు, ఆధారాలతో బట్టబయలు చేసి చట్టపరంగా పోరాటం సాగిస్తామని అన్నారు. ఈ సమావేశంలో వడ్డెపల్లి రాజు, వడ్డెపల్లి బాలయ్యలు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందన... గుంతలను పూడ్చిన అధికారులు






**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

వార్త కథనానికి అధికారులు స్పందించారు. గత వారం రోజుల కింద వార్త దినపత్రికలో ఆదిలాబాద్ జిల్లా నుంచి తలమడుగు, తాంసి మండలంతో పాటు అంతరాష్ట్ర రహదారి మహారాష్ట్ర వెళ్లి రహదారి మధ్య మధ్యలో గుంతలు గుంతలుగా మారాయిని, రోడ్లు, కల్వర్టులను జర బాగు చేయండి సార్.. అన్న వార్త దినపత్రికలో వారం కిందట ముద్రిం చడంతో ఈ వార్త జిల్లా అధికారుల దృ ష్టి కి వెళ్లడంతో వెంటనే స్పందించిన అధికారులు రాంపూర్ బస్టాండ్ దగ్గర రోడ్డుపై గుంతలు గుంతలుగా మారడంతో అక్కడ ఖోడద్ గ్రామం దగ్గర ఆ రోడ్డుపై అక్కడక్కడే గుంతలుగా మారిన వాటిని పూడ్చేసి బాగు చేయించిన అధికారులకు స్థానిక ప్రజలు వాహనదారులు ధన్యవాదాలు తెలియజేశారు. రోడ్లను బాగు చేయించింది బాగానే ఉంది కొంచెం హస్నాపూర్ దగ్గర దాదాపుగా పదేళ్ల క్రితం ఇరుకుగా ఉన్న కల్వర్టును పెంచి విశాలంగా చేయించిన సగమే రోడ్డు పోయడంపై ఎదురెదురుగా వస్తున్న వాహనాలకు ఎప్పుడు ప్రయాణించిన భయంతో అక్కడి నుంచి వెళ్తున్నారు. మూల తిరుగుడు కూడా ఉండడంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చేవి కనబడక మధ్యలోనే సగం రోడ్డు సగం మట్టితో ఉండడంతో సగం సగం ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాస్త దాన్ని కూడా రెండు భారీ వాహనాలు ఇరువైపులా సాఫీగా వెళ్లిపోయేలా తారు రోడ్డును వేయాలని స్థానికులు కోరుతున్నారు.

# గ్రామాలను పట్టణాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే రేఖానాయక్**

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**



గ్రామీణ ప్రాంత అభివృద్ధియే లక్ష్యంగా కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని సక్కరాంతండా, మామిడిగూడ, మారుతిగూడ, బిక్కుతండా, డొంగర్‌గావ్ గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో పలువురిని కండువా కప్పి చేర్చు కున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేఖానాయక్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలను పట్టణాలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఏనలేని కృషి చేస్తున్నారని అన్నారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న పార్టీ బీఆర్‌ఎస్ యేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను చూసి పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పోటే శోభాబాయి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అంజద్, పీఏసీఎస్ చైర్మన్ డోంగ్రే మారుతి, ఏమైకుంట సర్పంచ్ జాదవ్ లఖన్, ఎంపీటీసీ ఆశబాయి, బీఆర్‌ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వసంతరావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తొడసం హరిదాస్ సర్కాలే శివాజీ, రోహిదాస్, రాథోడ్ రాంచందర్ పాల్గొన్నారు.

# అందరి సంక్షేమాన్ని కోరుతూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు అందరి సంక్షేమాన్ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని 6వ వార్డు పరిధిలో గల ఇందిరమ్మ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ముందుగా కార్యక్రమ అతిథులకు నిర్వాహకులకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం పలువురికి గుడ్లు, బాలామృతంను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్‌ను జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం లేకపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గ్రహించి ఎమ్మెల్యే జోగురామన్న ప్రత్యేక చొరవతో కేంద్రాన్ని ఏర్పాటు చేడయం జరిగిందన్నారు. విద్యారంగానికి సైతం విశేష ప్రాధాన్యతను ఇస్తూ నాణ్యమైన విద్యాబోదన అందించేలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నేతలు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాల్సి న అవసరముందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో వనజ, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, భారత జాగృతి జిల్లా అధ్యక్షులు రంగినేని శ్రీనివాస్, కౌన్సిలర్లు, మోహిన్, వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే అసత్య ప్రచారాలు

**జైనథ్, ప్రభాతవార్త:**

రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం మాత్రమే బీజేపీ నేతలు ఎమ్మెల్యే జోగురామన్నపై అసత్యపు ప్రచారాలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని జైనథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ యాదవ్ అన్నారు. జైనథ్ మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, శివ ప్రసాద్‌రెడ్డిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల లాండసాంగి మార్గంలో నిర్వహించిన ధర్నా సందర్భంగా బీజేపీ నేత పాయల్ శరత్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తరణం బ్రిడ్జిను గత 18 నెలల క్రితమే కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్న విషయాన్ని గుర్తు చేసిన ఆయన బ్రిడ్జి నిర్మాణంలో తాత్సారం చేసింది కేంద్ర ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే జోగురామన్న కృషితో ఇప్పటికే ఆదిలాబాద్ నుంచి అర్లి(బి) గ్రామం వరకు ఎనిమిదిన్నర కిలో మీటర్ల మేర రహదారి నిర్మాణానికి 3కోట్ల 61లక్షల నిధులు మంజూరయ్యాయని, పనుల సైతం త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. వాహనాల



రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్న సమయంలోనే ప్రజలను మరిన్ని ఇక్కట్లను గురి చేసేలా రాజకీయ లబ్ది కోసం ధర్నాలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు.

# అమరవీరుల సాక్షిగా వర్గీకరణ సాధిస్తాం..

**- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

ఎస్సీ వర్గీకరణ పోరులో అనువులు బాసిన అమరవీరుల సాక్షిగా వర్గీకరణ సాధిస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 28 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో న్యాయబద్ధమైన వాట కోసం జరుగుతున్న పోరులో తమ జీవితాలను ప్రాణంగా పెట్టి జాతి పోరాటంలో యుద్ధంలో ముందు వరుసలో నిలబడి ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన మాదిగ జాతి అమరవీరులకు ఘనంగా నివాళులర్పి స్తున్నామన్నారు. ఈ నివాళులర్పించిన వారిలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు గైక్వాడ్ సూర్యకాంత్ మాదిగ, ఈరగొల్ల శ్రీహరిమాదిగ, బేల మండల ఇన్‌చార్జి అడ్డికి సునీల్ మాదిగ, జితేందర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు రొడ్డ రాజశేఖర్ మాదిగ, సంతోష్ మాదిగ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త



## బాధిత కుటుంబానికి బలరాం జాదవ్ పరామర్శ

**బోథ్, ప్రభాతవార్త:**



మండలంలోని సొనాల గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కే.శే తుల గంగారెడ్డి మాతృమూర్తి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

## ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన బోథ్ ఎమ్మెల్యే

**బోథ్, ప్రభాతవార్త:**

ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావును హైదరాబాద్ తన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా బోథ్ ఎమ్మెల్యే కలిశారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని 30 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రి చేయాలని, అలాగే నియోజక వర్గంలో ఆశ వర్కర్ల పోస్టులు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా తాంసి మండలానికి 108 అంబులెన్స్‌ను మంజూరు చేయాలని, బోథ్, స్థాయినగర్‌లో, సిరికొండ మండల కేంద్రాలకు నూతన పీహెచ్‌సీలు మంజూరు చేయాలని శాసన సభ్యుడు వినతి పత్రం అందించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని ప్రకటనలో తెలిపారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



అంధత్వ నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని గాంధీనగర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా శిబిరంలో జరుగుతున్న కంటి పరీక్షల నిర్వహణ, మందులు, కళ్లద్దాల పంపిణీ వంటి అంశాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. శిబిరానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అవసరమైన పూర్తి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈమేరకు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మాట్లాడారు. ప్రజల్లో దృష్టి లోపాలను నివారించేందుకు గానూ కంటి వెలుగు వంటి కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. టఈకార్యక్రమంలో భారత జాగృతి జిల్లా అధ్యక్షులు రంగినేని శ్రీనివాస్, కౌన్సిలర్ అవుల వెంకన్న, రామేశ్వర్, కొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్స్‌కు బీడీ పెన్షన్

**నేరడిగొండ, ప్రభాతవార్త:**

మండలంలోని పలు గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభుత్వం అందించే వేతనం పొందుతూనే బీడీ పెన్షన్‌ను పొందుతున్నారు. ఇది ఎంత వరకు న్యాయమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి ప్రభుత్వ ధనాన్ని వ్యర్థం చేస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న వారిపై సంబంధిత అధికారులు చర్యలు జరపాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి

- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హయాంలోనే ముధోల్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా పయనిస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం ముధోల్ నియోజకవర్గంలోని కామోల్ గ్రామంలో ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కోటి రూపాయల అంచనా వ్యయంతో 33/11 కెవి సబ్‌స్టేషన్ వివేకానంద విగ్రహం నుంచి పోచమ్మ గుడి వరకు రూ. 10 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణాలకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం రూ. 16 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అంతకుముందు రూ.36 లక్షలతో నిర్మించిన మహాపోచమ్మ (ముత్యాల పోచమ్మ) ఆలయ పున: ప్రారంభం, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేల కోట్ల రూపాయలు వెచ్చించి రాష్ట్రాభివృద్ధికి, అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్ని నిధులైనా కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. ముధోల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పర్చేందుకు తనవంతుగా కృషి చేస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జడ్పి వైస్ చైర్మన్ బామిని రాజన్న, మాజీ డిసిసిబి రాంకిషన్‌రెడ్డి, మాజీ జడ్పి చైర్మన్ లోలం శ్యాంసుందర్, స్థానిక ప్రజాప్రతినిధులు తది తరులు పాల్గొన్నారు.

# యువతను జాగృతం చేసేందుకే బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశాలు

- నిర్మల్ నియోజకవర్గ అసెంబ్లీ నాయకులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లాలోని యువతను జాగృతం చేసేందుకు, తెలంగాణ రాష్ట్రంలోని కేసీఆర్ అవినీతి, అరాచకాలను ఎండగట్టడానికి భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని నిర్మల్ నియోజకవర్గ అసెంబ్లీ నాయకులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. బుధవారం రోజు కాల్వ తండా గ్రామంలో బూత్ అధ్యక్షుల సమక్షంలో బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షురాలు అలివేలు మంగ, బిజెవైఎం రాష్ట్ర స్టడీ సర్కిల్ కన్వీనర్ కొమ్ముల వెంకటేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెడుతున్న పథకాలకు యువకులు ఆకర్షితులవుతున్నారని అన్నారు.



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకాలతో ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. సిఎం కేసీఆర్ రాష్ట్రంలో చేస్తున్న అవినీతి, అరాచకాలను ప్రజల్లోకి చేరవేస్తున్నామని అన్నారు. ప్రతీ గడప గడపకు కమలం పువ్వుని తీసుకువెళ్లాలని సూచించారు. అనంతరం డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో యువకులు పెద్ద ఎత్తున బీజేపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే నూతనంగా ఏర్పడిన టువంటి బీజేపీ గ్రామ కార్యవర్గ సభ్యులను, గ్రామ బిజెవైఎం సభ్యు లను, గ్రామ కోర్‌కమిటీ సభ్యులను ఆయన అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిసరి సైలేశ్వర్, బిజెవైఎం జిల్లా ఐటి అండ్ సోల్ మీడియా కన్వీనర్ రాథోడ్ సందీప్, మండల గిరిజన మోర్చా అధ్యక్షులు రాథోడ్ సూర్య, బీజేవైఎం గ్రామ అధ్యక్షులు ధారావత్ సంజీవ్, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్నివిజయవంతం చేశారు.

# ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- జిల్లా పాలనాధికారి వరుణ్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక బస్తీ దవాఖానాను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానాలోని గదులను, రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యాన్ని మరింత చేరువలోకి తీసుకువచ్చేందుకు బస్తీ దవాఖానాను ఏర్పాటు చేసిందని, వీటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉచిత వైద్యం కోసం దూరం వెళ్లే శ్రమ లేకుండా ప్రజల ఆవాసాల మధ్యలోనే బస్తీ దవాఖానాలను ఏర్పాటుచేసి మెరుగైన సేవలను అందించేందుకు తగిన వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఇంకా మెరుగైన చికిత్సల కొరకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. అవుట్ పేషెంట్ సేవలు, స్వల్పంగా అనారోగ్యంబారిన పడిన వారికి తక్షణ వైద్య చికిత్స, టీకాలు, కుటుంబ నియంత్రణ, వైద్యపరంగా కౌన్సిలింగ్, తదితర సేవలు అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఇక్కడి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనారోగ్యం బారిన పడిన తక్షణమే మొదటి దశలోనే ఉన్నప్పుడే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# డిపోను అభివృద్ధి పథంలో నడపాలి

- ఈ.డి. వెంకటేశ్వర్లు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీర్ల వెంకటేశ్వర్లు నిర్మల్ డిపోను సందర్శించారు. ఆదిలాబాద్ రీజియన్‌తో కాకు ఎనలేని అనుబంధం ఉందని, నేను ఇంతకుముందు రీజినల్ మేనేజర్‌గా ఆదిలాబాద్‌లో చేశానని, ఇక్కడి ఉద్యోగులు సౌమ్యులని, అంకితభావంతో డ్యూటీలు చేస్తారని, తెలంగాణ రాష్ట్రంలో లాభాల బాటలో నడుస్తున్న డిపోలలో నిర్మల్ డిపో ఒకటని ఆయన పేర్కొన్నారు. నష్టాల్లో నడుస్తున్న సంస్థ ఇప్పుడిప్పుడే గాడిన పడుతుందని, ఉద్యోగులు కష్టపడి పనిచేస్తున్నారని, ఇకముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి డిపోను రాష్ట్రంలోనే నంబర్‌వన్ డిపోగా తీర్చిదిద్దాలని



ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ కె.జానిరెడ్డి, డిప్యూటి ఆర్‌ఎం. సురేష్ చౌహాన్, పిఒ విలాస్‌రెడ్డి, నిర్మల్ డిపో మేనేజర్ సాయన్న, భైంసా డిపో మేనేజర్ అమృత, సహాయ మేనేజర్లు ఐ.రాజశేఖర్, శ్రీకర్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏలో సూపర్‌వైజర్ వ్యవస్థ రద్దుచేయాలి

జైనూర్,ప్రభాతవార్త :

ఐటీడీఏలోని పీటీజీ విభాగంలో సూపర్‌వైజర్ వ్యవస్థను రద్దుచేయాలని కొలాం సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఐటీడీఏ డైరెక్టర్ కుమ్రం భీంరావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ పిటిజి విభాగంలో మొత్తం 40 మందిని నియమిస్తామని చెప్పి 11 మందితో కొనసాగిస్తున్నారని, అసలు ఈ వ్యవస్థలో పిటిజి విభాగానికి ఎలాంటి ప్రయోజనం లేదని చెప్పారు. ఐటీడీఏ పీవో విషయంలో దృష్టిసారించి ఈ వ్యవస్థను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో కొలాం సంఘం నాయకులు గంగారాం, లక్ష్మణ్, చిన్ను, మారుతి, కన్నిరాం, రాము, తదితరులు పాల్గొన్నారు.



నిర్మల్ వార్త

# సిపిఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో గిరి ఆవుల పంపిణి

తిర్యాని,ప్రభాతవార్త:



మాతోట కార్యక్రమంలో భాగంగా సిపిఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఎంపికైన లబ్దిదారులకు బుధవారం తిర్యాని ఎంపిపి మర్సుకోల శ్రీదేవి గిరి ఆవులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మర్సుకోల శ్రీదేవి మాట్లాడుతూ తిర్యాని మండలంలోని లక్ష్మీపూర్, గుడిపేట్, గడల్‌పల్లి, మందగూ, పర్ధికిగూడ తదితర గ్రామాలకు చెందిన 15మంది లబ్దిదారులకు గిరి ఆవులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. నిరుపేద లేద ఎకరం కంటే తక్కువ భూమి కలిగిన రైతులను సిపిఎఫ్ సంస్థ ఈ పథకానికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. సిపిఎఫ్ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను ఆమే అభినందించారు. లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆమే కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, సిపిఎఫ్ సంస్థ పివో చంద్రకాంత్, సీనియర్ కోఆర్డినేటర్ కుమార్, కోఆర్డినేటర్ మహేందర్, కైలాష్, మాతోట రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# శెనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శెనగల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రోజు ప్రారంభించినట్లు మార్కెట్ చైర్మెన్ ఆశితరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ అయిర నారాయణరెడ్డిలు తెలిపారు. ఈ శెనగల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ కన్వీనర్ మాధవరావు, నర్సారెడ్డి, డీలర్ నారాయణరెడ్డి, పిల్లి నాగయ్య, దేవి ముత్యం, ఒల్లెపు నారాయణరెడ్డి, సొసైటి డైరెక్టర్, మార్కెట్ డైరెక్టర్, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రిని కలిసిన మున్సిపల్ కమీషనర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ మున్సిపల్ కమీషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సివిఎన్ రాజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్‌తో కలిసి రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నూతన కమీషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# నిరసన కార్యక్రమాలు చేపట్టాలి

బోథ్, ప్రభాతవార్త:

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బుధవారం నుంచి గ్యాస్ సిలిండర్‌పై రూ.50లు పెంచినందుకు మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం గురువారం అన్ని మండల కేంద్రాలలో బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి బీజేపీ ప్రభుత్వ వైఖరికి నిరసన తెలిపాలని, అదేవిధంగా శుక్రవారం అన్ని మండల కేంద్రాలలో మహిళలతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ప్రకటనలో కోరారు.

# ఆహార తయారీ, విక్రయ దారులు ఫస్సి అనుమతి తీసుకోవాలి

**- డిప్యూటీ డియం.అండ్.హెచ్ ఓ విజయపూర్ణిమ**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



జిల్లాలోని ఆహార తయారీ, విక్రయ దారులు తప్పని సరిగా ఆహార భద్రత, భారతదేశం యొక్క స్టాండర్స్ అథారిటీ వారి అనుమతి తీసుకోవాలని డిప్యూటీ డియం.అండ్.హెచ్.ఓ విజయ పూర్ణిమ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎవరైనా ఆహార ఉత్పత్తి, విక్రయ దారులు సంబంధించిన అనుమతి పోయిందని యెడల ఫుడ్ సేఫ్టీ,స్టాండర్స్ ఆథారిటీ ఆఫ్, ఇండియా ఆక్ట్ 2006 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఆహార ఉత్పత్తుల విషయంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి పాటించాలని అన్నారు. అనుమతుల విషయంలో కానీ నాణ్యత లేని ఫుడ్ విషయంలో తమకు నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆహార భద్రత అనేది ప్రజల యొక్క హక్కు అని వారు వాడే ఏ ఆహార పదార్థమైన కల్తీ జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఎక్కడైనా కల్తీ జరిగిందనే విషయం తెలిస్తే బాధ్యతగా మాకు తెలియపరచాలని ఆమె కోరారు.

**-జిల్లాలో 98శాతం పూర్తైన సర్వే**

ఆహార ఉత్పత్తుల, విక్రయాలకు సంబంధించిన వ్యాపార సంస్థల గుర్తింపుకు సంబంధించిన సర్వే జిల్లాలో 98శాతం పూర్తి చేసినట్టు ఆమె తెలిపారు. 7 మునిసిపాలిటీలలో అవగహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 3382 ఆహార విక్రయ వ్యాపార సంస్థలు ఉండగా 436 రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఇంకా 2446 వ్యాపార సంస్థలు అనుమతి తీసుకోవలసి ఉందని తెలిపారు. వీరంతా వారం రోజులలో రిజిస్ట్రేషన్ చేసుకోకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మాహెచ్చరికను కాదని ఎవరైనా ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిచినట్లయితే వారి వ్యాపారాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తర్వాత వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఇయండి బుక్క వెంకటేశ్వర్, సిఐటిఒ లింగారెడ్డి పాల్గొన్నారు.

# కార్పోరేట్ కాలేజీలకు అమ్ముడుపోయిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**-రాష్ట్ర మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఏం చేస్తున్నారంటూ ధ్వజం**

**-శ్రీచైతన్య జూనియర్ కళాశాలను వెంటనే సీజ్ చేయాలి**

**-బిజేపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని కొత్తపేట గ్రామానిక చెందిన అభం శుభం తెలియని చిన్నారి విద్యార్థి నాగుల సాత్విక్, ప్రిన్సిపల్ ఆచార్య పెట్టిన వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు కళాశాలలో ఉండే ప్రిన్సిపల్ నిరంతరం విద్యార్థులను కొడుతూ ఉంటారని తీవ్రమైన ఒత్తిడికి విద్యార్థును గురి చేస్తూ ఉంటారని తీవ్ర మనోవేదనకు గురైన సాత్విక్ ఆత్మహత్య చేసుకున్నాడు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డికి విద్యా వ్యవస్థపై పూర్తి అవగాహన లేదని ఎన్నో సంఘటనలు జరుగుతున్నప్పటీకి పట్టించుకోవడం లేదు. కార్పోరేట్ విద్యా పేరిట దోపిడి విధానాన్ని అరికట్టాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, అదేవిధంగా కళాశాల ర్యాంకుల విషయంలో విద్యార్థులను తీవ్ర మనోవేదనకు, ఒత్తిడికి గురి చేస్తుంటే, కొడుతుంటే ఈ వ్యవస్థపై ,చర్యలు చేపట్టాల్సిన విద్యాశాఖ అధికారులు చూసి చూడకుండా ఉంటున్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన ప్రన్సిపాల్ ఆచార్య, ఏజిఎం స్వామి, కాలేజ్ వార్డెన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని నార్సింగ్ శ్రీచైతన్య జూనియర్ కళాశాలను సీజ్ చేయాలని బిజేపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు.

# ఆయకట్టు చివరి వరకు సాగునీరించాలి

**-డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ**

**-సాగు నీటి కోసం రెండో రోజు కాంగ్రెస్ ఆమరణ దీక్ష**

దండేపల్లి, ప్రభాతవార్త





గూడెం లిఫ్ట్ ద్వారా ఆమకట్టు చివరి పంటల వరకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కడెం ఆయకట్టు కడెం ప్రాజెక్టు పాటు, గూడెం ఎత్తిపోతల ద్వారా పూర్తిస్థాయిలో సాగు నీరందించాలని మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి బుధవారం రెండో రోజు కూడా ఆమరణ నిరహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. యాసంగికి కడెం ప్రాజెక్టు నుంచి డీ-1 నుంచి, డీ-28 వరకు, గూడెం ఎత్తిపోతల నీటిని డీ-30నుంచి, డీ-42 వరకు అందిస్తామని ప్రకటించినప్పటికి ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందలేదని తెలిపారు. దీంతో పొలాలు ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గూడెం ఎత్తిపోతల పథకం యాసంగి ప్రారంభం చుంచి తరచూ మొరాయిస్తోందని, దీంతో ఎత్తిపోతలను నమ్ముకుని పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. గూడెం ఎత్తిపోతల పైప్‌లను శాశ్వత మరమ్మత్తు చేయిస్తామని ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చే వరకు దీక్ష విరమించబోమని తేల్చి చెప్పారు. దీక్షలో 16 మంది రైతులతో పాటు, పలువురు కాంగ్రెస్ నాయకులు కుర్చున్నారు. జెడ్పీటిసి నాగరాణి, కాంగ్రెస్ సర్పంచులు చంద్రకళ, పుష్పలత, శంకరయ్య, శాంతయ్య, ఎంపీటీసీలె శ్రీనివాస్, నవీన్, మాలిక, హేమలత, తదితరులు పాల్గొన్నారు. ఆమరణ దీక్షలో కాంగ్రెస్ నాయకులు, రైతులు ఎస్ జిల్లా అధ్యక్షుడు త్రిమూర్తి, కాంగ్రెస్ మండలా ధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సతీష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు ఎకరాకు 25వేల రూపాయాల నష్ట పరిహారం చెల్లించాలి

**-బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ డిమాండ్**

మంచిర్యాల, ప్రభాతవార్త



గూడెం లిఫ్ట్, కడెం కాలువ ద్వారా దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల పంటలకు సాగు అందించాని, గూడెం లిఫ్ట్ పైప్ లైన్లు తక్షణమే మార్చాలని, సాగు నీరు అందక ఎండిపోయిన పంటలకు ఎకరానికి 25వేల రూపాయాల నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ బుధవారం బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏఓ కి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ 2021లో గూడెం లిఫ్ట్ పైపులు పగిలినప్పుడు బిజేపి చేపట్టిన ఆందోళనల వల్ల గూడెం లిఫ్ట్ పైప్ లైన్లు మారుస్తామని అసెంబ్లీ హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటి వరకు కనీసం టెండర్లకు కూడా పిలువలేదని అన్నారు. ఎమ్మెల్యే దివాకర్ రావు మాత్రం తరచూ పైపులు పగులుతున్న రైతుల గోస మాత్రం పట్టించుకోడం లేదని అన్నారు. గూడెం లిఫ్ట్ పైపులు మార్చాలని ఎమ్మెల్యే, ముఖ్యమంత్రిని, హరిష్ రావును కలిసాను అని చెప్పడం హాస్యాస్పదం అని అసలు ఎమ్మెల్యే ఎవరిని కలవకుండానే కలిసినట్టు చెప్పి రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. నీరు అందక ఎండిన పంటలకు ఎకరాకు 25వేల రూపాయాల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కడెం కాలువకు పోచంపాడు నుండి సరసన్వతి కాలువ ద్వారా నీరు అందించి మంచిర్యాల అసెంబ్లీ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజినీష్ జైన్, పెద్దపల్లి పురుషోత్తం, గుండా ప్రభాకర్, బోప్పు సతీష్, కారుకూరి మధుకర్, నాగిరెడ్డి హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# కడుపు నొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య

దండేపల్లి, ప్రభాతవార్త



మండలంలోని కర్ణపేట గ్రామానికి చెం దిన అజ్మీర మౌనిక 28 అనే వివాహిత కడుపు పొప్పి భరించలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు దండేపల్లి ఏఎస్ఐ పాల్ తెలిపారు. మృతురాలు మౌనిక గత ఆరు నెలలుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతుందని పలుమార్లు ఆసుపత్రిలో చూపించిన ఫలితం లేకపోయిందని అన్నారు. ఇదే క్రమంలో గత నెల 14న ఉదయం ఏదో గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందింది. మృతురాలికి భర్త ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఈ మెరకు మృతురాలు తండ్రి రాజు నాయక్ ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ పాల్ తెలిపారు.

# బిసి రిజర్వేషన్లకై కాంగ్రెస్ పార్టీ పోరాడి అప్పుడు చేసిన పాపాలను కడిగేసుకోవాలి

జన్నారం, ప్రభాతవార్త

చట్ట సభలలో బిసి రిజర్వేషన్లకై కాంగ్రెస్ పార్టీ పోరాడి అప్పుడు చేసిన పాపాన్ని ఇప్పుడు కడిగేసుకోవాలని బిసి కులాల పోరాట ఉద్యమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో బిసి కులాలకు రిజర్వేషన్లు దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి చట్ట సభలలో కల్పించవలసి వచ్చిన అప్పటి కాంగ్రెస్ నాయకులు ఆ పని చేయక అప్పటి నుండి బిసిలకు అన్యాయం చేశారని ఇప్పుడు చట్ట సభలలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించేలా ప్రయత్నం చేసి అప్పుడు చేసిన పాపాన్ని ఇప్పుడు కడిగేసుకోవాలని వారు అన్నారు. అప్పుడున్న బిసిలు ఇప్పుడు లేరని ఇప్పుడు చాలా వరకు చైతన్యవంతం అయినారని బిసిలకు రాబోయే ఎన్నికలలో చట్ట సభలలో రిజర్వేషన్లు వచ్చేలా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రయత్నం చేయాలిన వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ, నాయకులు కర్నే అక్కపెల్లి నర్సింహులు, కడార్ల నర్సయ్య, కోడూరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ బిఆర్క్ ఫలితాల్లో సత్తా చూపిన బెల్లంపల్లి విద్యార్థులు

**-అభినందనలు తెలిపిన ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



జనవరిలో జరిగిన జేఈఈ మెయిన్స్ బిఆర్క్ పరీక్షా ఫలితాలను బుధవారం నేషనల్ టెస్టింగ్ ఏజేన్సీ వెల్లడించింది ఈ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలేన్సీ (సిఓఈ) బెల్లంపల్లి విద్యార్థులు పొట్టాల విష్ణు 97.8 పర్సంట్, అల్లూరి శివప్రసాద్ 95.5 పర్సెంటల్ సాధించిన వీరిద్దరిని ప్రిన్సిపల్ ఐనాల సైదులు పుష్పగుచ్చాలతో అభినందించారు. అదేవిధంగా సంక్షేమం గురుకుల రీజనల్ కోఆర్డినేటర్ కొప్పుల స్వరూపరాణి ఫోన్ ద్వారా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజకుమార్, జైవిపి దాసం అజిత, నాగిని శ్రీరామ వర్మ, మిట్ట రమేష్, చందా లక్ష్మీ నారాయణ, సురేష్, గౌడ్, కట్ల రవీందర్, సుంకరి అర్జున్, అనిరుదన, రాజేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలో బుధవారం అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మండలంలోని బారెగూడ, బెజ్జూర్ మండల కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలను తనిఖీ చేశారు. సలుగుపల్లిలో పెన్షన్ పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించి ఉపాధ్యాయులు తప్పనిసరిగా అందుబాటులో ఉండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. బాలికల టాయిలెట్లను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్టల్‌లో వంట సామాగ్రిని పరిశీలించి నాణ్యమైన కూరగాయలను వంటకు ఉపయోగించాలని మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. హాస్టల్లోని సరుకుల నిల్వలను పరిశీలించి స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలని ఎవరు కూడా పదో తరగతి తర్వాత చదువును మధ్యలో ఆపకుండా ఉన్నత చదువులు చదవాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి వీలైనంత తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తయిన పనులకు బిల్లులు సక్రమంగా రావడం లేదని పాఠశాల చైర్మన్ తెలపడంతో ఎప్పటికప్పుడు పనులను రికార్డు చేసి పంపించాలని తెలిపారు. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థినులు టాయిలెట్లు శుభ్రంగా ఉండడం లేదని తెలపడంతో శానిటేషన్ సిబ్బంది ప్రతీరోజు శుభ్రం చేయాలని ఆదేశించారు. అతేకాకుండా విద్యార్థులు కూడా ఎప్పటికప్పుడు టాయిలెట్లను శుభ్రం చేసుకోవాలని మన పాఠశాల మన బాధ్యత అని అన్నారు. మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని తెలపడంతో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంతేకాకుండా పంటలకు ఉపయోగిస్తున్న బియ్యాన్ని పరిశీలించి బియ్యంతో పురుగులు రాకుండా చూయాలని పురుగులు ఉన్నట్లయితే ఆ బియ్యాన్ని వాడకుండా తిరిగి పంపించాలని ప్రధాన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాధవి, ఎంపీఈఓ రమేష్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ పాల్గొన్నారు.

# కాపువాడలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం కాగజ్‌నగర్ పట్టణం కాపువాడలోని మున్నూరు కాపు సంఘం భవనంలో బుధవారం స్థానిక వార్డు కౌన్సిలర్ పర్సిoగుల జైచందర్‌తో కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని, కంటి వెలుగు శిబిరాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తున్నారని అదే స్థాయిలో సిబ్బంది పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందజేస్తున్నామని అన్నారు. శిబిరాలకు వృద్ధులు, పేదలు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని అన్నారు. అంధత్వ రహిత తెలంగాణనే ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యమని అన్నారు. కంటి వెలుగు శిబిరంలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు, శస్త్ర చికిత్సలు,మందులు ఉచితంగా



అందజేస్తారని తెలిపారు. కంటి వెగులు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యురాలు సౌమ్య సిబ్బంది కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీ ఉద్యోగుల నిరసన

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు బుధవారం అంగన్‌వాడీ ఉద్యోగులు వారి డిమాండ్ల సాధన కోసం సీఐ టియూ ఆధ్వర్యంలో బైఠాయించి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ శ్రీపాలకు అందజేశారు. తమకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వం తమకు అంగన్‌వాడీ టీచర్లుగా గుర్తించినప్పటికి టీచర్లకు ఇచ్చే జీతం ఇవ్వడం లేదని, నెలకు 26 వేల జీతాన్ని ఇవ్వాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటియూ జిల్లా నాయకులు కృష్ణమాచారి, అంగన్‌వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాలు ఢీ కొని ఒకరు మృతి... ఇద్దరికి గాయాలు

సిర్పూర్(టి),ప్రభాతవార్త :



సిర్పూర్(టి) మండలం లోని కర్జెపల్లి గ్రామ పంచాయతీ యందు ప్రకృతివనం దగ్గర రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని సిర్పూర్ (టి)కి చెందిన సత్తయ్య (52) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ దీ కొండ రమేష్ తెలి పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... సిర్పూర్ (టి) వైపు నుండి కౌటాల వైపు వెళ్తున్న ఓ మోటర్ సైకిల్‌ను అజాగ్రత్తగా అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి సత్తయ్య మోటర్ సైకిల్‌ను ఢీ కొనడంతో మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థులకు నైతిక విద్య, పర్యావరణ పరీక్షలు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు 4,6 తేదీల్లో నైతిక విద్య పర్యావరణ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ మొత్తం 47 కళాశాలల్లో ఈ పరీక్ష జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరం జనరల్ 4369 ఒకేషనల్ 766 మొత్తం 5135 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కానున్నారని వివరించారు. ఆయా తేదీల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. 60 మార్కులకు పరీక్ష మరియు 40 మార్కులు ప్రాజెక్టులకు కేటాయించబడ్డాయన్నారు. కళాశాల ప్రిన్సిపాళ్లు అవార్డు లిస్టులను, ప్రశ్నాపత్రాలను, హాల్ టికెట్లను సకాలంలో డౌన్‌లోడ్ చేసుకొని విద్యార్థులకు అన్ని రకాల సూచనలు చేస్తూ తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## వాలీబాల్ కిట్ పంపిణి

రెబ్బెన,ప్రభాతవార్త :



రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో బుధవారం దేవర వినోద్ యువసేన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ మండలం గువ్వలగూడ గ్రామ యువతకు దేవర వినోద్ వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువసేన టీం సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుడిపై తేనెటీగల దాడి

రెబ్బెన,ప్రభాతవార్త :



సింగరేణి సీహెచ్‌పీలో రైల్వే మేయింటెన్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికునిపై బుధవారం రోజున పంపి చేసే స్థలంలో (బ్యాంకర్ దగ్గర) ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేశాయి. దీంతో ఆ కార్మికుడికి గాయాలయ్యాయి. గాయపడ్డ కార్మికుడిని గోలేటి డిస్పెన్సరికి తరలించారు. ఏఐటీయూసి కేంద్ర కార్యదర్శి బోగె ఉపేందర్ ఆసుపత్రికి వెళ్లి కార్మికుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్‌తో మాట్లాడి సరైన వైద్య అందించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికులకు రక్షణ కల్పించడంలో విలఫమైయ్యారని అన్నారు. బొగ్గు ఉత్పత్తి మీద ఉన్న శ్రద్ధ కార్మికుల సంక్షేమంపై లేదని అన్నారు.

## మీసేవ కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ,జడ్పిటిసి

వాంకిడి,ప్రభాతవార్త :



వాంకిడి మండల కేంద్రంలోని గాదె శివ కాంప్లెక్‌సలో దుర్గం అమాల్ ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాన్ని బుధవారం ఎంపీపీ ముండే విమలబాయి, జడ్పిటిసి డాక్టర్ అజయ్‌ఖుమార్‌లు సర్పంచ్ బండె తుకారాంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల కొరకు కార్యాలయాల చుట్టు తిరగకుండా ఎంతో సౌకల్యంగా మీ సేవలు పనిచేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి వ్యాపార వేత్త, సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు గాదె అనిల్, కొండ లక్ష్మణ్‌బాజూపి సేవా సదన్ వెల్పేర్ సొసైటి చైర్మన్ గాదె అవినాస్, బీఎస్ఐ జిల్లా అధ్యక్షులు, డీవిఎంసి జిల్లా సభ్యులు అశోక్ మహుల్కర్, ఉప సర్పంచ్ పవన్‌సాయి, బీఆర్ఎస్ నాయకులు దీపక్ ముండే, మార్కెట్ కమిటి డైరెక్టర్ రోషన్, అంబేద్కర్ సంఘం నాయకులు, పలువురు వ్యాపార వేత్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్**

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వారి ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా కీమ్స్ మల్టీస్పెషాలిటి ఆసుపత్రిలో డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ కొత్తపల్లి అనిత ప్రతీ శనివారం నిర్వహించే ఉచిత కంటి పరీక్షలో భాగంగా బుధవారం 22 మందికి ఆపరేషన్‌ల నిమిత్తం వారికి భోజన సదుపాయం ,ప్రయాణ ఖర్చులు సమకూర్చి బెల్లంపల్లి కంటి ఆసుపత్రికి పంపించినట్లు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత కంటి శిబిరం ప్రతీ శనివారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజలంరదూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక క్వారీలను సందర్శించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి

- పంట పొలాలు దెబ్బతింటున్నాయని మొరపెట్టుకున్న రైతు రాకేష్



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** హాత్ సే హాథ్ భారత్ జూడో యాత్రలో భాగంగా జమ్మికుంట మండలంలోని తనుగుల, శంభునిపల్లి గ్రామపంచాయతీ పరధీలోని పరిమళ కాలనీలో గల అక్రమ ఇసుక క్వారీలను బుధవారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సందర్శించారు. క్వారీ నిర్వహిస్తున్న పరిసర ప్రాంత రైతుల పంట పొలాలు దెబ్బ తింటున్నాయని తనుగుల గ్రామానికి చెందిన రైతు పైడిపల్లి రాకేష్ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎదుట మొర పెట్టుకున్నాడు. ఎవరికి చెప్పినా పట్టిచుకోవడం లేదని రేవంత్ రెడ్డి ఎదుట రైతులు వాపోయారు. ఇసుక లారీలు ఆపితే పోలీసులచే కేసులు పెట్టిస్తున్నారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వస్తున్నారని తెలిసి పనులు ఆపినట్లు గ్రామస్థులు తెలిపారు. మానేరు మొత్తం ఖాళీ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతం ఎడారిగా మారుతుందని ఆందోళన చెందుతున్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ మీకు అండగా ఉంటుందని, ఆందోళన చెందవద్దని రైతులకు రేవంత్ భరోసా కల్పించారు. ఆయన వెంట మాజీ ఎంపిలు పొన్నం ప్రభాకర్ గౌడ్, సిరిసిల్ల రాజయ్య, ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఠాకూర్ మక్కా సింగ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పత్తి కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు సాయిని రవి, ఇంగిలే రామారావు, పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, వెంకన్న, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, గూడెపు సారంగపాణి, మొలుగూరి సదయ్య, ఎండి. సజ్జత్, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల స్వయం ఉపాధి పథకాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు తేదీ మార్చి 6 వరకు పొడగింపు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** దివ్యాంగుల స్వయం ఉపాధి పథకాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించేందుకు మార్చి 6 వరకు గడువు పొడగించడమైందని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన దివ్యాంగులకు జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో వ్యవసాయ, అనుబంధ పరిశ్రమలు, సేవా వ్యాపారాలు స్థాపించుకొని స్థిరమైన ఆధాయాన్ని పొంది సాధారణ జీవనాన్ని గడపాలనే ఉద్దేశ్యంతో పునరావాసం పథకం కింద 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాకు 20 యూనిట్లు కేటాయించడం జరిగిందని, 14 మండలాలకు 14 యూనిట్లు, 3 మున్సిపాలిటీలకు మూడు యూనిట్‌లు, సుల్తానాబాద్, ఓదెల, రామగుండంకు అదనంగా ఒక యూనిట్ చొప్పన కేటాయించినట్లు తెలిపారు. 20 యూనిట్లలో మహిళలకు జూలపల్లి, పెద్దపల్లి, పాలకుర్తి, రామగిరి మంథని మండలాలు, సుల్తానాబాద్ మున్సిపాలిటీకి కేటాయిచినట్లు, మిగిలిన మండలాలు, మున్సిపాలిటీలు జనరల్ కేటగిరికి కేటాయించడం జరిగిందని తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించి ఆన్‌లైన్‌లో మార్చి 6లోగా దరఖాస్తులను సమర్పించి, నమోదు చేసుకున్న దరఖాస్తుతోపాటు సంబంధిత ధ్రువపత్రాలను సంబంధిత మండల పరిషత్ అధికారి, మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో సమర్పించాలని, ఇది వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని మంజూరు కానీ వారు మరల దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలను 9440852495లో గానీ, సంబంధిత జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ పెద్దపల్లి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.



## లబ్ధిదారులకు తమ ధృవీకరణ పత్రాలను ఈనెల 2వ తేదిన అందజేయాలి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూం ఇండ్లను పొందడానికి అర్హులైన వారు తమ ధృవీకరణ పత్రాలను ఈనెల 2వ తేదినా జగిత్యాల పట్టణంలోని నటరాజ్ థియేటర్ ప్రక్కన గల ఆర్కె డిజి స్కూల్ నందు తమ వార్డు అధికారి లేదా వార్డు ఆర్పీకి అందజేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష తెలిపారు. ఈ మేరకు ఆమె బుధవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల పరిధిలోని డబుల్ బెడ్‌రూం ఇండ్లను పొందడానికి అర్హులైన వారు ఆధార్‌కార్డు జిరాక్స్(కుటుంబ సభ్యులందరి), ఓటర్ గుర్తింపు కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, కుల ధృవీకరణ పత్రం జిరాక్స్, బ్యాంక్ పాస్‌బుక్,(తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తప్ప), పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను జగిత్యాల పట్టణంలోని నటరాజ్ థియేటర్ ప్రక్కన గల ఆర్‌కె డిజి స్కూల్ నందు తమ వార్డు అధికారి లేదా వార్డు ఆర్పీకి అందజేయాలన్నారు. ఒక వేళ కుల ధృవీకరణ, ఆదాయం ధృవీకరణ పత్రం లేని వారు మీ సేవాలో ధరఖాస్తు చేసుకొని వాటి యొక్క మీసేవా జిరాక్స్‌ను తమ వార్డు అధికారికి లేదా ఆర్పీకి ఇవ్వాలన్నారు. ఈనెల 2వ తేదినా ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ధృవీకరణ పత్రాలను స్వీకరిస్తానని జగిత్యాల జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు



**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కృష్ణానగర్‌లో గల శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో జాతీయ సైన్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు తమ మేధాశక్తితో కొత్త ప్రయోగాలు చేసి సమాజానికి ఉపయోగపడే పరికరాలు తయారుచేసి అందరిని అబ్బురపరచారు. పాఠశాలలో నేర్చుకున్న వాటిని ప్రయోగాత్మకంగా నిరూపించి వారి విజ్ఞానాన్ని చాటిచెప్పారు. దాదాపు 150 ప్రయోగాలను విద్యార్థులు జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ప్రదర్శించారు. వీటిలో రోబోటిక్, హైడ్రాలిక్ లిఫ్ట్, రాకెట్ లాంచర్, నైట్ టైం హెల్ప్ ఫుల్ సైకిల్, సహజ అవయవాల భద్రత, ఆటోమేటిక్ సెన్సార్ లైట్స్, లేజర్ సెక్యూరిటీ సిస్టం, వేలిముద్రలతో మనుషుల నడవడికలను తెలియజేయడం వంటి అంశాలు ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా శ్రీ చైతన్య టెక్నో ప్రిన్సిపల్ టి.సచిన్ ప్రయోగాలను పర్యవేక్షించి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఉత్తమ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ వంశీకృష్ణ, సి బ్యాచ్ ఇంచార్జీ గంగాధర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములు ఆక్రమిస్తే చర్యలు

- ఈవో పి.వేణుగోపాల్

**జగిత్యాల,ప్రభాతవార్త :** దేవాలయ భూములు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈవో పి.వేణుగోపాల్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలో గల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం యొక్క విలువైన సర్వే నెం.170,171 భూములలో ఉన్న ఆక్రమణ నిర్మాణాలు బుధవారం దేవాదాయ శాఖ ఈవో పి.వేణుగోపాల్, జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రవి కిషన్ ఆధ్వర్యంలో దేవాలయ శాఖ సిబ్బంది తొలగించారు. ఆలయ సివో మాట్లాడుతూ దేవాలయ భూములలో అక్రమణ నిర్మాణాలకు చోటు లేదని అట్టి నిర్మాణాలను ఉపేక్షించేది లేదని ఆక్రమణదారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో విక్రమ్, వివిధ దేవాలయ అర్చకులు, జూనియర్ అసిస్టెంట్లు రవి, రఘు, భార్గవ్, గంగాధర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాల విజయవంతం కోసం అధికారులందరూ
# సమన్వయంతో కృషిచేయాలి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా





**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడం కోసం అధికారులందరూ సమన్వయంతో కృషిచేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా ఆదేశించారు. ధర్మపురి క్షేత్రంలో ఈ నెల 3న బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నందున బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించడం కోసం వివిధ శాఖల జిల్లా, స్థానిక అధికారులతో కలెక్టర్ స్థానిక టిటిడి కళ్యాణ మండపం ఆవరణలో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారులకు ప్రత్యేకంగా కొన్ని విధులకు సంబంధించి బాధ్యతలు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల్లో మొదటగా నిర్వహించే ప్రధాన ఘట్టమైన దేవుని కళ్యాణం ఈ నెల 4న నిర్వహిస్తారని, దేవుని కళ్యాణం కోసం భక్తులు అధిక సంఖ్యలో రానున్నందున కళ్యాణాన్ని వీక్షించేందుకు ఎల్ఈడి టీవీలు సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని అలాగే మంచినీటి సౌకర్యం, ఇతర సౌకర్యాల కోసం అధికారులు ఎప్పటికప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే జిల్లా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ పోలీసుశాఖ పక్షాన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని భక్తులెవరూ ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు చేపడతామని అన్నారు. అనంతరం కలెక్టర్, అధికారులతో కలిసి నృసింహస్వామి ఆలయంతో పాటు బ్రహ్మపుష్కరిణి, గోదావరి తీర ప్రాంతాన్ని పరిశీలించారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామాలాభివృద్ధి

- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు దరిచేరాలి
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం కల్లెడ సోమనపల్లి గ్రామాలలో మీరు నేను కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయాన్నే వాడవాడ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ చాలా సమస్యలు అధికారుల ద్వారా అక్కడికక్కడే పరిష్కరిస్తూ వార్డుల్లో పర్యటించి ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి, 9 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కులను అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. అనంతరం గ్రామ, మండల నాయకులతో కలిసి అల్పాహారం చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాలలో రోడ్లు, డ్రైనేజిలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, స్మశాన వాటికలు అభివృద్ధితో పాటు ఊరు చివరల ఉన్న చెరువులు నింపడంతో గ్రామంలో తాగునీటికి కొదవ లేకుండా ఉన్నాయన్నారు. సిఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టితో గ్రామాలలో అన్ని రకాల వసతులతో పాటు రైతాంగానికి అవసరమైన సలహాలు సూచనలు అందజేయడానికి వ్యవసాయ రంగం అభివృద్ధి చెందడానికి వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, గ్రామ, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

